విశాలాంధ్ర

వైయస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

సోమవారం 1, జులై 2024 | 8 పేజీలు

మంత్రిని కలిసిన నర్సెస్ స్ట్రగుల్ కమిటీ

విశాలాంధ్ర :-కడప : రాష్ట్ర రవాణా శాఖ మంత్రి అయిన మండి పల్లి రాంప్రసాద్ రెడ్డి గారిని మన నర్సెస్ స్ట్రగుల్ కమిటీ సభ్యులైన కమాల్‌బీ, మహేశ్వరు ,మోహసిన, ఖాదర్‌బీ, రాజేశ్వరి,గీత,కుమారి,లక్ష్మి తది తరులు కలిసి మన రెగ్యులైజేషన్‌గురించి వివరించారు. ఆయన దానికి సానుకూలంగా స్పందించి ,నెక్స్ట్ మంత్ అసెంబ్లీ సమావేశాలు జరిగే ముందు జిల్లా నుండి ఇద్దరినీ రమ్మని చెప్పి,మనకు సంబంధిం చిన అధికారులతో మాట్లాడించి మనకు న్యాయం జరిగే లా చూస్తామన్నారు.ఇందుకు గాను మన నర్సింగ్ స్టగుల్ కమిటీ ద్వారా ధన్యవాదములు తెలియ చేశారు.

పన్నుల వసూళ్లలో వివక్ష !

ఇల్లరికపు అల్లుళ్ల వలె వ్యవహారం- రాజకీయ పలుకుబడితో అధికారుల మౌనం

పురపాలిక రాబడికి భారీ గండి- ఆర్డీకి ఫిర్యాదు చేసే యోచన

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక పురపాలిక పరిధిలో పలువురు తమ నివాస నూతన భవనాల నిర్మాణాలకు సంబంధించి కొందరు అనుమతులు తీసుకోగా మరికొందరు ఎలాంటి అనుమతులు పొందకుండానే విలాసవంతమైన భవనాలతో పాటు వాణిజ్య సముదాయాలు నిర్మించుకున్నారు. వీరెవరూ ఏళ్ల తరబడి తమ ఇంటి పన్నులు కూడా చెల్లించకపోవడం వెనుక రాజకీయ పలుకుబడే కారణమని పలువురు విమర్శిస్తున్నారు. ముఖ్యంగా కడప రోడ్డులో ఓ ప్రధాన రాజకీయ పార్టీకి చెందిన నేత ముఖ్యఅనుచరుడు ప్రధాన రహదారి పక్కనే వాణిజ్య సముదాయం నిర్మించుకొని కొన్ని సంవత్సరాలు అవుతోంది. ఇందుకు సంబందించి పన్ను బకాయిలు పేరుకుపోయి ఉన్నట్లు సమాచారం. అలాగే కొందరు స్థానిక సంస్థ ప్రజాప్రతినిధులు కూడా తమ ఇళ్ల పన్ను బకాయిలను ఎగవేస్తుండడం గమనార్హం. కర్నూలు జిల్లా నుండి ఇక్కడికి వలస వచ్చిన

-2లో

ఎమ్మెల్యేకు అభినందన సభ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని స్థానిక గీతాశ్రమం నందు ప్రొద్దుటూరు హిందూ సంస్కృతి సంఘాల(ఏబీవీపి, ఆర్ఎస్ఎస్, విశ్వహిందూ పరిషత్ శివ సంఘం) ఆధ్వర్యంలో 6వ సారి ఎమ్మెల్యేగా గెలుపొందిన నంద్యాల వరదరాజుల రెడ్డికి అభినందన సభ కార్యక్రమం నిర్వహించా రు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున రావు, చితీరాల నాగార్జున రావు, గొర్రె శ్రీనివా సులు, నరేంద్ర, నాగమునిరెడ్డి, వంక ధార వీరభద్రయ్య, లక్ష్మినరసయ్య పాల్గొన్నారు.



నిత్యావసర సరుకులు పంపిణీ

విశాలాంధ్ర – వల్లూరు : వల్లూరు మండలం గంగయ్య పల్లి గ్రామానికి చెందిన నిరు పేద కుటుంబంలో బతుకుతున్న ఆచారి సాంబయ్యకు మనం మన గ్రామం సేవా సమితి సభ్యులు నిత్యవ సరకులు పంపిణీ చేశారు. ఆదివారం ఈ సందర్భంగా సేవా సమితి సభ్యులు మాట్లాడుతూ పేదరికంతో బాధపడుతున్న సాంబయ్యకు అండగా నిలవడం చాలా సంతోషకరంగా ఉందని మనం మన గ్రామం సేవాసమితి సభ్యుల అందరి ప్రోత్సాహంతో సాంబయ్యకు నిత్యం సరుకులు అందించామన్నారు. ఇలాంటి కార్యక్రమం ప్రతినెల పేద కుటుంబానికి అండగా నిలుస్తామని మనం మన గ్రామ సేవాసమితి సభ్యులు అన్నారు. ఈ కార్యక్రమంలో సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో హెడ్ కానిస్టేబుల్‌కు గాయాలు

విశాలాంధ్ర-సిద్ధవటం : సిద్ధవటం మండలంలోని భాకరాపేట నుంచి శనివారం రాత్రి బెటాలియన్ లోని తన గృహానికి వస్తున్న అనిల్ అనే హెడ్ కానిస్టేబుల్ ప్రయాణిస్తున్న పల్సర్ ద్విచక్ర వాహనం మధ్య గేటు లో అదుపు తప్పి బోల్తా పడిన ఘటనలో హెడ్ కానిస్టేబుల్ కు గాయాలయ్యాయి. గాయపడ్డ హెడ్ కానిస్టేబుల్ ను అటుగా వెళ్తున్న ఏపీఎస్పీ పోలీసులు గమనించి చికిత్స నిమిత్తం 108 వాహనంలో కడప రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

ఘనంగా హెచ్ఎం పదవి విరమణ సన్మానం

విశాలాంధ్ర- పెద్దమండ్యం : మండలంలోని పాపేపల్లి పంచా యతీ ఎల్లం వారి పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు గా విధులు నిర్వహిస్తున్న కె పెద్ద రెడ్డెప్ప పదవి విరమణ సన్మానం ఆదివారం ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా ఎంఈ ఓ మనోహర్, రామకృష్ణ మాట్లాడు 1988సంవత్సరం లో ఉపాధ్యాయ గా నిమ్మలపల్లి మండలం లోచేరి ఆతరువాత 1989లో తంబళ్లపల్లి మండలం లోను, 2005కలకడ మండలం 2013లో రేణికుంట మండలం 2019 లో రామకుప్పం మండలం లోను 2023లో పెద్దమండ్యం మండలం ఎల్లంవారిపల్లి హైస్కూల్ లో ప్రధానోపాధ్యాయులు విధులు నిర్వహించారు అని వారు పేర్కొన్నారు, క్రమశిక్షణ కు మారుపేరుగా హెచ్ ఎం పెద్దరెడ్డెప్ప నిలిచారు అని పలువురు వక్త లు పేర్కొన్నారు, అనంతరం ఆయనకు పూలమాలలు వేచి శాలువా కప్పి ఘనంగా సన్మానం నిర్వహించారు, ఈ కార్యక్రమం లో కలిచర్ల జడ్పీహైస్కూల్ హెచ్ ఎం రామచంద్ర, పెద్దమండ్యం హెచ్ ఎంఅమీరుద్దీన్, హెచ్ ఎం లు భాగ్యమ్మ, శ్రీనివాసులు, సుబ్రహ్మణ్యం,వెంకటాద్రి, రమణ,హృషికేశవ్ ఉపాధ్యాయ లుఅధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వైభంగా చింతల గంగమ్మ గ్రామదేవత ఊరేగింపు

విశాలాంధ్ర–పెద్దమండ్యం : మండలము లోని పెద్దమండ్యం పంచాయతీ కాస్ప గ్రామదేవ అయినా శ్రీ చింతల గంగమ్మ గ్రామదేవత శనివారంరాత్రి వైభంగా ఊరేగింపు నిర్వహించారు, ఉదయం అమ్మ వారికీ వేదమంత్రాలతో అభిషేకం, రాత్రి అమ్మవారిని చాందిని బండి పై పుష్పపల్లకి ఏర్పాటు చేచి, విద్యుత్ కాంతుల తో,బాణాసంచా వేడుకులు తో,, మంగళ వాయిద్యా లతో కోలాటంతో వివిధ పురా విధుల్లో ఊరేగింపు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు,

ప్రతి ఉద్యోగికి పదవీవిరమణ తప్పనిసరి

సుబ్బారావుకు ఘనసత్కారం- ఏఈ సేవలు చిరస్మరణీయం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : విధుల్లో చేరిన నాటి నుండి అహర్నిశలు ప్రజాసమస్యల పరిష్కారం కోసం కృషి చేసే ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో పదవీవిరమణ తప్పనిసరి అని వక్తలు పేర్కొన్నారు. ఏపీఎస్‌పీడీసీఎల్ ఎర్రగుంట్ల టౌన్ విభాగంలో ఏఈగా పనిచేస్తున్న సుబ్బారావు ఆదివారం పదవీ విరమణ పొందారు. సన్మానసభలో ఈ ప్రాంతంతో తనకు ఉన్న ఆత్మీయ అనుబంధాన్ని ఏఈ సుబ్బారావు గుర్తుకు తెచ్చుకున్న ఘటన చోటుచేసుకుంది. సుబ్బారావు మాట్లాడుతూ కొన్నేళ్లపాటు తాను ఇక్కడ విధులు నిర్వహించిన నేపథ్యంలోని అనేక జ్ఞాపకాలు పదిలంగా ఉంటాయని స్పష్టం చేశారు. విధి నిర్వహణలో తనకు సహకారం అందించిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు వ్యక్తం చేశారు. ఈ ప్రాంత ప్రజలు సౌమ్యులని కొనియాడారు. ఇక్కడి రాజకీయ పార్టీల ప్రతినిధుల నుండి కూడా విధి నిర్వహణలో ఎలాంటి ఒత్తిడి లేని కారణంగానే నిబంధనల మేరకు పని చేయగలిగానని ఆయన చెప్పుకొచ్చారు. వక్తలు మాట్లాడుతూ సుబ్బారావు విధి నిర్వహణలో ఎవరినీ నొప్పించకుండా ప్రభుత్వ లక్ష్యాలను అధిగమించడం ఆయన పనితీరుకు నిదర్శనమని కొనియాడారు. వివిధ పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చే ప్రజలతో సైతం సఖ్యతగా వ్యవహరిస్తూ తన పరిధిలోని సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడం జరిగిందన్నారు. ఈ కారణంగానే ఆయన పనిచేసిన ప్రతిచోటా ప్రజల నుండి మన్ననలు పొందగలిగారని వారు గుర్తుచేశారు. ప్రభుత్వ ఉద్యోగులకు పదవీవిరమణ అనివార్యమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగులు, సిబ్బంది సుబ్బారావుతో తమకు ఉన్న సాన్నిహిత్యాన్ని గుర్తుకు తెచ్చుకొని భావోద్వేగానికి లోనయ్యారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం సుబ్బారావునుదుశ్శాలువలు, పూలమాలలతో ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు.

మొక్కులు తీర్చుకున్న తెలుగుతమ్ముళ్ళు

విశాలాంధ్ర-రాయచోటి: రాయచోటి ఎమ్మెల్యే, రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లె రాంప్రసాద్ రెడ్డి గెలుపుతో కార్యకర్తల్లో ఆనందం కనిపిస్తుందని టిడిపి నాయకులు మడితాటిరవీంద్ర రెడ్డి తెలిపారు. ఆదివారం కొత్త పురమ్మ తల్లి ఆలయంలో వడ్డేపల్లి గ్రామస్తుల ఆధ్వర్యంలో అమ్మవారికి 101 టెంకాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నా రు. రాష్ట్రంలో కూటమి ప్రభంజనం సృష్టించిందని రాయచోటి ఎమ్మెల్యే గా రాముడు గెలవడం మంత్రిగా అవకాశం రావడం ఆశించదగ్గ విషయం అన్నారు. కొత్త పురమ్మ తల్లి ఆశీస్సులు మా నాయకుడికి మెండుగా ఉండాలని అమ్మవారికి పూజలు చేశారు. అనంతరం ఆలయం ముందు కార్యకర్తలతో కలిసి టెంకాయలు కొట్టి మొక్కు తీర్చారు. ఈ కార్యక్రమంలో ఎద్దుల చిన్నప్ప, రాజారెడ్డి ,పసుపులేటి కోటేశ్వర, రామనాథ , శంకర,లక్ష్మీకర్, మహేష్, సుదర్శన్ పలువురు టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పన్నుల వసూళ్లలో వివక్ష !

(మొదటి పేజీ తరువాయి) ఓ వ్యక్తి కడప రోడ్డులో ఓ రెస్టారెంటు భవనాన్ని నిర్మించారు. దీని పై అంతస్తు నిర్మాణానికి సంబంధించి పురపాలిక నుండి ఎలాంటి అనుమతులు పొందకపోవ దం చర్చనీయాంశంగా మారింది. అలాగే కడప రోడ్డులోనే వెలసిన ఓ కాలనీలో కూడా కొన్ని భవంతులకు సంబంధించి వాటి యజమానులు నిబంధనల మేరకు పన్నులు చెల్లించకపోవడం కొస మెరుపు. ఒకరిద్దరు వాహన వ్యాపారులు తమ నివాస గృహాల పన్ను లు ఎగవేస్తుండటంతో పురపాలిక ఆదాయానికి గండిపడుతోందని చెప్పవచ్చు. రాజకీయ పలుకుబడి ఉన్న ఇలాంటి వారి జోలికి వెళ్లవద్దని సాక్షాత్తు పురపాలిక కార్యాలయంలోని కొందరు అధికారులు కిందిస్థాయి సిబ్బందిని వారిస్తున్నట్లు సమాచారం. దీంత ఇలాంటి అక్రమార్కులు ఇల్లరికపు అల్లుళ్ల వలె ప్రభుత్వ ఆదాయానికి బాహటంగానే గండికొడుతున్నట్లు పట్టణంలోని పలువురు అభ్యుదయవాదులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సామాన్య, పేద ప్రజల నుండి నిర్ణీత వ్యవధిలో ఇంటి, నీటి పన్నులు వసూలు చేసే అధికారులు రాజకీయ అండదండలు ఉన్న వారి పట్ల వివక్ష చూపడం ఏమిటని వారు ప్రశ్నిస్తున్నారు. నిజానికి పురపాలిక పరిధిలో నిబంధనలను అతిక్రమించి అనేక నిర్మాణాలు కొనసాగుతుండడం, పూర్తి అయిన గృహాలకు సంబంధించి పన్నులు చెల్లించని వారి సంఖ్య అధికంగానే ఉన్నట్లు సమాచారం. సంబంధిత శాఖల పురపాలిక అధికారులు ఇలా ఉదాసీనంగా వ్యవహరించడం ద్వారా రాబడి తగ్గడమే కాకుండా అభివృద్ధి పనులు సైతం కుంటుపడే అవకాశం లేకపోలేదని పలువురు గుర్తుచేస్తున్నారు. ఇప్పటికైనా పన్ను ఎగవేత దారులపై చర్యలకు ఉపక్రమించాలని లేనిపక్షంలో ఉన్నతాధికారుల దృష్టికి ఇక్కడి విషయాలపై ఫిర్యాదులు చేయాల్సి ఉంటుందని వారు హెచ్చరిస్తున్నారు.

నేడు కొత్త పింఛన్లు పంపిణీ

విశాలాంధ్ర – బ్రహ్మంగారి మఠం : మండల లో 14 సచివాలయంలో5, 83 పింఛన్లను రాష్ట్ర ప్రభుత్వం వివిధ రకాల ప్రతి పింఛన్దారులకు 4,000) నుండి వికలాంగులకు 6,000) కిడ్నీ పేషెంట్లక 10,000, రెట్టింపుతో నేడు పంపిణీ కార్యక్రమానికి మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ బ్రహ్మంగారిమఠం మండల కేంద్రం లోని పింఛను పంపిణీ చేసేందుకు హాజరవు తారని మండల అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బా రెడ్డి యస్ ఆర్ శ్రీనివాసులురెడ్డి, తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీల భాగంగా పింఛన్దారులకు పింఛన్లు 4000 నుండి పెంపొందించి 7000 రూపాయలను నేడు మైదుకూరు శాసనసభ్యులుపుట్టా సుధాకర్ యాదవ్ చేతుల మీదగా పంపిణీ చేయడం జరుగుతుందని పంపి అనంతరం ప్రతిసచివాలయం సిబ్బంది ప్రతి పింఛన్దారు లఇంటికి వెళ్లి పింఛన్ అందిస్తారని మండల మంతా 583 పింఛన్లు మూడు కోట్ల 50 లక్షలు రూపాయలను పింఛన్లను డబ్బులు అందిస్తామన్నారు సచివాలయం సిబ్బంది అందిస్తారని వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు అభిమానులు సిబ్బంది పాల్గొని పింఛన్లను పంపిణీనివిజయవంతం చేయాలని వారు కోరారు.



బాబు కాలనీ సర్వే నెంబర్ 632,633లో కబ్జా

సిపిఐ నియోజక వర్గం కార్యదర్శి కె మురళి ఆరోపణ

విశాలాంధ్ర-మదనపల్లి:కోళ్ల బైలు పంచాయతీ-2 బాబు కాలనీ బ్యాక్ సైడ్ కృష్ణునిగుడి ప్రాంతంలో కొంతమంది కబ్జాదారులు ప్రభుత్వ భూమిని ఆక్రమించి అక్రమ నిర్మాణాలు నిర్మిస్తున్నారని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మురళి ఆరో పించారు. కొంతమంది కబ్జాదారులు ప్రభుత్వ భూమిని ఆక్ర మించి నిర్మాణాలు చేసి వాటికి దొంగ పట్టాలను తయారుచేసి అమాయక ప్రజలకు అమ్ముతున్నారు. దొంగ పట్టాలను మదన పల్లి పట్టణంలో యదేచ్ఛగా కొనసాగుతున్నాయని వీటిని ఆధారంగానే కరెంటు మీటర్లు తెస్తున్నారని,ఇంటి పన్నులు కొళాయి పనులు కూడా తీసుకొస్తూ భూ దందాలకు పాల్పడు తున్నారని అన్నారు. దొంగ పట్టాల వల్ల మదనపల్లి పట్టణంలో క్రైమ్ రేట్ కూడా పెరుగుతుందని, ఎప్పుడో రిటైర్మెంట్ అయి పోయిన ఎంఆర్ఓ ఇచ్చిన పట్టాలను సృష్టిస్తున్నారని అన్నారు. భూకబ్జాదాలను స్థానికంగా ఉన్న ప్రజలు ఎవరైనా ఇది ప్రభుత్వ స్థలమని ప్రశ్నిస్తే వారిపై దౌర్జన్యాలకు దిగుతున్నారని స్థానిక ప్రజల భయపడుతున్నాం న్నారు. మదనపల్లి పట్టణంలో యదే చ్ఛగా భూకబ్జాలు జరుగు తున్న సచివాలయం సిబ్బంది గానీ, రెవెన్యూ అధికారులు గాని, ఏమాత్రం పట్టించుకోకపోవడం వల్లనే,పట్టణంలో ప్రభుత్వ భూములు అన్ని అన్యాక్రాంతమవుతున్నాయన్నారు. ఇప్పటికైనా స్థానిక ఆర్డిఓ స్పందించి ఈ అక్రమలను తొలగించాలని, అక్రమాలకు పాల్పడిన భూకబ్జా దారులు పైన క్రిమినల్ కేసును పెట్టాలని డిమాండ్ చేశారు. అలా చేయని యెడల భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో నిరంతర పోరాటాలను కొనసాగిస్తామని అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు సురేష్, స్థానికులు పాల్గొన్నారు.

అలరించిన నాట్య ప్రదర్శనలు

విశాలాంధ్ర- పులివెందుల: పులివెందుల పట్టణ పరిధి లోని వైయస్ఆర్ ఉలిమెల్ల లేక్ ఫ్రంట్ లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆది వారం నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టు కున్నాయి. మానస-గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డుచస్థానిక పులివెందుల %ణతీ%. వైయస్ఆర్ ఉలిమెల్ల లేక్ ఫ్రంట్‌లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం(30.06.2024) నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ధర్మవరం మానస-గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు నంది అవార్డ్ గ్రహీత మానస నృత్య కళా కేంద్రం, వారి శిష్య బృందంచే శాస్త్రీయ మరియు వెస్టన్ నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మూషిక వాహన, కుర్చీ మడత పెట్టి, పల్సర్ బైక్ టీల్లు, బృందావనం నుంచి కృష్ణుడు ఒచ్చడే, సోకులాడి సిత్తమ్మి, సారంగా దరియ, గాంధారి, వాస్తనంటివో పోతానంటివో, పూలమ్మే పిల్లా తదితర పాటలకు నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను రంజింజేశాయి. కార్యక్రమంలో నృత్య గురువు మానస , పరిపాలనా అధికారి సుధాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

దివ్యాంగులకు దుప్పట్లు వితరణ

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణం నవతలాడ్జి వద్ద వస్త్రవ్యాపారం నిర్వహిస్తూ ఇటీవలే మరణించిన టీవీ సుబ్బారావు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని వారి కుమారుడు తలపుల సుగుణాకర్ సమకూర్చిన దుప్పట్లను ఆదివారం స్థానిక ముద్దనూరు రోడ్డులోని వికలాంగుల కార్యాలయంలో ఏర్పాటుచేసిన ఒక కార్యక్రమంలో దినేష్, సుగుణాకర్ తదితరుల చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆర్య వైశ్యుల గొప్పతనాన్ని వక్తలు వివరించారు. కార్యక్రమంలో వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్ర అధ్యక్షులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, కార్యవర్గ సభ్యులు సిద్ధారెడ్డి, ప్రసాద్, గుప్తా మెడికల్స్ యజమాని మేడం దినేష్ కుమార్ గుప్తా, తలపుల సుగుణాకర్ తదితరులు పాల్గొన్నారు.



దళితులపై దాడులు చేస్తే సహించం

దళిత ఫోరం వ్యవస్థాపక అధ్యక్షుడు కిషోర్ కుమార్ హెచ్చరిక

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా, ఎవరికి కోపం వచ్చినా దళితులపైనే దాడులు జరుగుతున్నాయని, ఇక నుంచి అంబేద్కర్ సైన్యంగా మారి దళితులపై జరుగుతున్న దాడులను తిప్పికొడతామని దళిత ఫోరం వ్యవస్థాపక అధ్యక్షుడు కిషోర్ కుమార్ పిలుపునిచ్చారు. కడప నగరంలో నిర్వహించిన ఫోరం పరిచయ సమావేశంలో అయన మాట్లాడారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎక్కడైనా సాధు జంతువులనే బలి ఇచ్చినట్లుగా ప్రతిచోట దళితులపైనే దాడులు జరుగుతున్నాయని, ఇక నుంచి అలా కాకుండా పులులు,సింహాల్లా పోరాడినే భవిష్యత్తులో దళితుల మనుగడ సాధ్యమన్నారు. దళితుల అత్మగౌరవం కోసం దళిత ఫోరం సాయుధ పోరాటానికి కూడా వెనుకాడేది లేదని, అత్మగౌరవం కోసం పులుల్లా కోట్లాడతామన్నారు. దళితులు అందరు ఐక్యత లేక చెల్లా చెదురుగా ఉన్నారని, అందరిని ఒక తాటిపైకి తీసుకువచ్చి పోరాటం చేసేందుకే ఈ దళిత ఫోరాన్ని ఏర్పాటు చెయ్యడం జరిగిందన్నారు. దళితులందరిని ఒక తాటిపైకి తెచ్చి దళిత సత్తా చాటుతామని, ఇందుకోసం ప్రాణత్యాగానికైనా సిద్ధమన్నారు. అంబేద్కర్ కలలు కన్నా ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు నడుం బిగించి ముందుకు రావాలన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆనాడు పోరాటం వల్లే దళిత జాతి మనుగడ కొనసాగుతుందని, అయితే భవిష్యత్తు తరాల దళిత జాతి కోసం అంబేద్కర్ ఆశయ సాధన కోసం ఇప్పుడు ప్రతి ఒక్కరూ పోరాడాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. దళితుల రక్షణ కోసం అనేక చట్టాలున్నా నేటికి చాలామంది చులకనగా చూస్తూ దాడులు చేస్తున్నారని, మన రక్షణ కోసం ఉన్న ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులను కవచంగా వాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పుడు దళిత జాతి కోసం ఒక్కడు ముందుకు పడినా రానున్న రోజుల్లో లక్షల కోట్ల అడుగులు జతకానున్నాయన్నారు. ఈ కార్యక్రమం కడప నుంచి ప్రారంభం చేయ్యాలని, ఏ రాజకీయ నాయకున్ని అడుగులకు మడుగులు ఎత్తకుండా దళిత జాతి కోసం పోరాడే ప్రధాన జెండాతో ఈ పోరం ఏర్పాటు అయిందన్నారు. రానున్న రోజుల్లో యువత విద్యార్థి ఉద్యోగ మేధావి వర్గాల మద్దతుతో ఈ ఉద్యమం పట్టణాల మొదలుకొని గ్రామీణ ప్రాంతాల వరకు తీసుకువెళ్తామని, జాతి మేలు కోసం ఒకరిద్దరు చనిపోయిన ఉద్యమంలో వెనుకడుగు వేసేది లేదన్నారు. దళిత వర్గాలను చైతన్యం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతామని, అలా జాతి కోసం మరణించాల్సి వస్తే ముందుగా తానే చావడానికి సిద్ధమన్నారు. సాయిధ పోరాటంతో దళిత జాతి పై జరుగుతున్న దాడులను తిప్పికొడతామన్నారు. రానున్న వారం రోజుల్లో అన్ని వర్గాల వారితో సమీక్షలు సమావేశాలు నిర్వహించి పూర్తి స్థాయి కమిటీని ఏర్పాటు చేస్తామన్నారు. ఇందుకు ప్రతి ఒక్క దళిత జాతి బిడ్డ కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఫోరం నాయకులు శ్రీరాములు, శాంసన్, ప్రభాకర్, కిరణ్, కరుణాకర్, బండి రమణ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి అమలు కానున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ నేటి నుండి అమలుకానున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం మేరకు జూలై 1వ తేదీ నుంచి 7000 రూపాయలు పింఛన్ అందుకోనున్న పెన్షనర్లు మైదుకూరు నియోజకవర్గం లోని కార్యకర్తలు నాయకులు ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలనీ ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకాన్ని విజయవంతం చేయాలని కోరారు.నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు 36వేల మంది పెన్షన్ దారులకు 24 కోట్ల రూపాయల నగదును పంపిణీ చేయడానికి సర్వం సిద్ధం చేసిన ప్రభుత్వ యంత్రాంగం జూలై 1వ తేదీనే ఖచ్చితంగా 100% పెన్షన్లను పంపిణీ చేయాలన్నారు. ఎంపీడీవోలకు, మున్సిపల్ కమిషనర్ కు ఆదేశాలు జారీ చేసిన ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్.

పెన్షన్ పంపిణీలో కూటమి నాయకులు పాల్గొనాలి - నగిరి బైరప్రసాద్



విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : బద్వేల్ టిడిపి సమన్వయకర్త రితీష్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే విజయమ్మ ఆదేశాల మేరకు నేడు జరగబోవు పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులతో కలిసి కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని మండల పార్టీ అధ్యక్షుడు నగిరి భైరవ ప్రసాద్ పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో ఉన్న కూటమి నాయకులు, కార్యకర్తలు పింఛన్ల పంపిణీపై దృష్టి సారించాలని కోరారు. సీఎంగా బాధ్యతలు చేపట్టిన మొట్టమొదటి రోజే పెన్షన్ పెంపుపై సంతకం పెట్టి ప్రజల మన్ననలు పొందిన ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. జరగబోవు రోజుల్లో పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తామని పేర్కొన్నారు.

కుల వృత్తులను ప్రోత్సాహమే లక్ష్యం: బిజెపి

విశాలాంధ్ర -రాజంపేట: కులవృత్తులను ప్రోత్సహించాలనే లక్ష్యంతో దేశ ప్రధాని నరేంద్ర మోడీ మనసులో మాట కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నంద్యాల జిల్లా ఇన్చార్జి పోతుగుంట రమేష్ నాయుడు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని బోయినపల్లెలో చేనేత కార్మికులతో కలిసి మంకీ బాత్ 111వ ఎపిసోడ్ కార్యక్రమాన్ని దూరదర్శన్ వారి సహకారంతో వీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి ప్రతినెల చివరి ఆదివారం తన మనసులో మాట కార్యక్రమం ద్వారా దేశ నలుమూలల ప్రజలు వివిధ వృత్తులు వారు కళాకారులు ఇలా అందర్నీ ప్రేరేపిస్తూ ప్రోత్సహిస్తూ భారత పౌరులుగా మన వంతు కర్తవ్యం గా ఏం చేయాలో ఒక్కొక్క ఎపిసోడ్లో చెప్తూ వస్తున్నారన్నారు. ప్రతి ఒక్కరికి తల్లి పైన ప్రేమ ఉంటుందని, ఆ ప్రేమను ఎలా వ్యక్తపరచాలో మనకు సందర్భం రాదన్నారు. ఎందుకంటే తల్లికి మించిన ప్రేమ అభిమానం మరొకటి ఉండదని, ఎవరికైనా కూడా అందుకు భారతదేశ పౌరులు అందరు కూడా తమ తల్లి పేరుతో ఒక చెట్టును నాటి సంరక్షించాలన్నారు. అలాగే మన మన్ కీ బాత్ కార్యక్రమం కూడా కువైట్ దేశంలో అరగంట రేడియో ద్వారా ప్రసారం చేయడం చాలా మంచి పరిణామం అని వారన్నారు. దుబాయిలో మన యోగ దినోత్సవం పురస్కరించుకొని వారు ఆ ప్రాంతంలో యోగా చేయడం అలాగే మనం అరకులో పండించే కాఫీ గురించి ప్రస్తావించడం కేరళ రాష్ట్రంలో వర్షాకాలం వచ్చిందంటే మనందరికీ గుర్తొచ్చేది గొడుగు కేరళ రాష్ట్రంలో ఒక తెగవారు ప్రత్యేకమైన గొడుగులు తయారుచేసి అమ్ముతున్నారని అభి ఆన్లైన్లో కూడా దొరుకుతున్నాయని ప్రతి ఒక్కరూ వారిని ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమం లో బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాపయ్య, బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టుపోగుల ఆదినారాయణ, బిజెపి రైల్వే కోడూరు హెూ కన్వీనర్ గాదెల శ్రీనివాసులు, బిజెపి పార్లమెంటు నాయకులు తోట నగేష్, బిజెపి ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షులు రమణాచారి, బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి రమణ, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి సూర్యచంద్ర, బిజెపి నాయకులు కే శ్రీనివాసులు, స్థానిక బోయినపల్లి ప్రజలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఐసిడియస్ కార్యాలయం ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర - బ్రహ్మంగారి మఠం : మైదుకూరు నియోజకవర్గం లోనే ఉన్న మండలాల్లో బ్రహ్మంగారిమఠం, ఖాజీపేట, దువ్వూరు మైదుకూరు చాపాడు మండలాల వారికి కస్టర్డ్ డివిజన్ అంగన్వాడి ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయాన్ని చాపాడు నుండి మైదుకూరుకు ఏర్పాటు చేయాలని అంగన్వాడి రాష్ట్ర యూనియన్ జిల్లా యూనియన్ ఏఐటియూసీ అనుబంధ సంస్థ అయిన అంగన్వాడి యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు మంజుల అంగన్వాడి యూనియన్ తో కలిసి మైదుకూరు శాసన సభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ కు విన్నతిపత్రాన్ని దువ్వూరు మండలంలో ఆయన అందజేశారు ఈ సంద ర్భంగా ఈయన అధ్యక్షురాలు మంజుల మాట్లాడుతూ, అంగన్వాడి ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయాన్ని చాపాడు మండలాల ఏర్పాటు చేయడంతో అంగన్వాడి కార్యకర్తలు ఇబ్బందులు పడుతున్నారని సిబ్బంది కూడా ఇబ్బంది పడుతున్నారని మండలాల వారిగా బ్రహ్మంగారిమఠం ఖాజీపేట దువ్వూరు, మైదుకూరు చాపాడు వారు ఇబ్బందులు పడుతూ ఉన్నారని కార్యాలయాన్ని మైదుకూరు కార్యాలయంగా ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు వినతిపత్రాన్ని అందజేయడంతో ఈ విషయంపై జిల్లా అధికారులతో చర్చించి కార్యాలయాన్ని మైదుకూరు కి వచ్చే విధంగా చూస్తామని వారికి హామీ ఇచ్చారు అనంతరం ఎమ్మెల్యేకు యూనియన్ తరపున పూలమాలలు సాలువుతో సత్కరించారు, కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ సభ్యులు కమిటీ సభ్యులు అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చేపల వేట రెండు నేలలు నిషేధం

విశాలాంధ్ర - బ్రహ్మంగారి మఠం : మండల పరిధిలోని బ్రహ్మ సాగర్ జలాశయం రిజర్వాయర్లో చేప పట్టేందుకు 64 రోజులు అనుమతి నిషేధాన్ని ప్రకటించడం జరిగిందని మత్స్యకార శాఖ జిల్లా అధికారి శారద ఒక ప్రకటన తెలిపారు. జులై 1 నుండి ఆగస్టు 31 వరకు చేపల సంరక్షణ కొరకు ఏర్పాటు చేయడం జరిగిందని చేపల వేటకు సాగర్ లోకి వెళ్లరాదని ప్రభుత్వ నిబంధనలో జిల్లా కలెక్టర్ ఉత్తరాల మేరకు జిల్లా మత్స్యకార శాఖ అధికారులనిబంధనలతో నిర్ణయించడం జరుగుతుందని ఎవరైనా ప్రభుత్వ అనుమతి వ్యతిరేకించిన నిబంధనలు పాటించకపోయినా వారి లైసెన్సులను రద్దుచేసి వారిపై కఠిన చర్యలు తీసుకొని క్రిమినల్ కేసును నమోదు చేయడం జరుగుతుందని మత్స్యకార శాఖ అధికారి ఒక ప్రాంతం ద్వారా తెలిపారు.

భవనం నిర్మాణానికి సహకరించాలని ఎమ్మెల్యే పుట్టాకు వినతి

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు నియోజకవర్గం ఎమ్మెల్యేగా ఎన్నికైన పుట్టా సుధాకర్ యాదవ్ ని మైదుకూరు తాలూకా ఏపియన్జీవో అసోసియేషన్ అధ్యక్షు లు గజ్జల చంద్రమౌళి, సెక్రటరీ మాచనూరు రాఘవయ్య, కోశాధికారి లక్కినేని బాబులు మరియు తాలూకా కార్య వర్గం బృందం శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించి హృదయ పూర్వక అభినందులు తెలియ జేశారు. మైదు కూరు తాలూకా అధ్యక్ష కార్యదర్శులు చంద్రమౌళి, రాఘవయ్య లు మాట్లాడుతూ పుట్టా సుధాకర్ యాదవ్ ఎన్నిక కావడం వలన మైదు కూరు నియోజకవర్గం అభి వృద్ధి మరింతగా ముందుకు సాగు తుందని, అన్నారు. మైదుకూరు తాలూ కాలో అసోసి యేషన్ కు భవనం లేనందున వెంటనే స్థలం ఏర్పాటుకు, భవన నిర్మాణానికి సహకరించాలని వారు ఎమ్మెల్యే కు విజ్ఞప్తి చేశారు, అందులకు ఎమ్మెల్యే సాను కూలంగా స్పం దించారు. ఈ కార్యక్రమం లో ఏపియన్ జిల్లా ఏపియ న్జీవో అధ్యక్షులు బలపనూరు శ్రీనివాసులు, రాష్ట్ర ఉపాధ్య క్షులు వై. ప్రసాద్ యాదవ్, డి.రవికుమార్, కోశా ధికారి నిత్యపూజయ్య, తిమ్మారెడ్డి, బాల పుల్లయ్య, పద్మ నాభం, శ్రీనివాసులు , పెంచల్ రెడ్డి, రామ గుప్తా, ప్రభాకర్, రాజన్న, రామ గుప్తా పాల్గొన్నారు.

బుద్ధ టౌన్ షిప్‌లో హామీలను నెరవేరుస్తా

ఎమ్మెల్యే మాధవి రెడ్డి పోలీట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసులు రెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగర శివార్లలోని బుద్దటౌన్ షిప్‌లో తాము స్థలాలు కొనుగోలు సమయంలో సదుపాయాల కల్పనపై అనేక హామీలు ఇచ్చి ప్రస్తుతం వాటిని విస్మరించారని వాటిని త్వరలో సాలు చేస్తామని ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి రెడ్డి పోలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాస్ రెడ్డి లు అన్నారు ఆదివారం బుద్ధ టౌన్షిప్ లో ఆత్మీయ సమ్మేళన సమావేశంలో వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో చేసిన తప్పులు సరిదిద్దు తున్నామని మీకు ఎప్పుడు ఎక్కడ ఏ అవసరం వచ్చినా తోడు ఉంటానని హామీ ఇచ్చారు అలాగే బుద్ధ టౌన్షిప్లో అసోసియేషన్ సభ్యుల కేసులను పరిష్కరిస్తామని తెలిపారు అదేవిధంగా వెంచర్ వేసిన వారితో మాట్లాడి మీ సమస్యలపై పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు కడపను సుందరీ కరణ చేసేందుకు మీ అందరి సహాయ సహకారాలు అవసరమన్నారు అలాగే మీ కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు అనంతరం టౌన్‌షిప్ అసోసియేషన్ అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడారు. సాయిమిత్ర డెవలపర్స్ వారు ఈ ప్రాంతంలో లే అవుట్లను వేయడం జరిగిందన్నారు. దీంతో తాము 2018 లో ఈ ప్రాం తంలో స్థలాలు కొనుగోలు చేసి ఇళ్ల నిర్మాణాలు చేపట్టడం జరిగింది. అయితే ఈ ప్రాంతం స్థలాలు కొనుగోలు సమయంలో అనేక అంశాలు తెలియజేయడం జరిగిందన్నారు.ఈ ప్రాంతం కడవ నగరానికి దూరంగా ఉండడం తో స్థానికంగా స్విమ్మింగ్‌పూల్, క్లబ్‌హౌస్, ఇతర సదుపాయాలు కల్పిస్తామని నాడు టౌన్‌షిప్ నిర్వాహకులు హామీలు ఇచ్చారన్నారు. అందులో భాగంగా ఇచ్చిన హామీలను విస్మరించారు. బుద్ధ టౌన్షిప్ వారు ఇచ్చిన హామీల నువారితో మాట్లాడి త్వరతగాతిన పూర్తి చేస్తా మని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్అధ్యక్షులు శ్రీనివాసులరెడ్డి, కార్యదర్శి బయపురెడ్డి, బీరం శశిధర్‌రెడ్డి, మల్లికార్జునరెడ్డి, సతీష్‌రెడ్డి పాల్గొన్నారు.

ఉత్తమ సేవలతోనే సమాజంలో గుర్తింపు

విశాలాంధ్ర-రాయచోటి: ఉత్తమ సేవలతోనే ఉపాధ్యా యులకు సమాజంలో గుర్తింపు లభిస్తుందని డి ఈఓ శివ ప్రకాష్ రెడ్డి పేర్కొన్నారు. సంబేపల్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత వెంకటరామ రాజుకు పదవి విరమణ సందర్భంగా సన్మాన సభను ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా డీఈవో హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాపరంగా, సామాజికపరంగా ఉత్తమ సేవలు అందించినప్పుడే ఉపాధ్యాయులకు సమాజంలో గుర్తింపు లభిస్తుందన్నారు. పాఠశాలలోని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేయాలన్నారు. ప్రస్తుత ఉపాధ్యాయులు మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులకు సామాజిక స్పృహ,శాస్త్రీయత గురించి నేర్పించాలన్నారు. ప్రస్తుతం పదవి విరమణ చెందుతున్న వెంకటరామరాజు తమ బాధ్యతను ఏమాత్రం విస్మరించకుండా, ఏ పాఠశాలలో పనిచేస్తున్నా విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పెంపొందించడంలో, పాఠశాలల అభివృద్ధికి విశేష కృషి చేయడంలో, పలు సామాజిక కార్యక్రమాలలో పాల్గొనడంలో ముందంజలో ఉండడం విశేషమన్నారు . ఉపాధ్యాయులు రాజును ఆదర్శంగా తీసుకొని పనిచేయాలన్నారు. స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు ప్రదర్శించిన కలర్ పార్టీ, విద్యార్థులు ప్రదర్శించిన కోలాటం, చెక్కభజన, నృత్యాలు పలువురిని ఆకర్షించాయి. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు పదవి విరమణ చెందిన వెంకటరామరాజుకు బంగారు ఉంగరాన్ని బహుకరించారు. ఉపాధ్యాయులు, బంధు మిత్రులు వెంకట రామరాజు దంపతులను పూల మాలలతోనూ, దుశ్శాలు పులతోనూ, మెమెంటోలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి, చప్పిడి పద్మజ ,టీడిపి బీసీ సాధికార సమితి పాల ఏకరి రాష్ట్ర కన్వీనర్ గురిగింజ కుంట శివ ప్రసాద్ నాయుడు ,మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, ఎంఈఓ శ్రీనివాసులు, పిఆర్టియు రాష్ట్ర నాయకులు ఏబి రామకృష్ణం రాజు, ఎస్టియు జిల్లా అధ్యక్షులు శివారెడ్డి, రాష్ట్ర నాయకులు రవీంద్రనాథ్ రెడ్డి యుటిఎఫ్ నాయకులు జాబీర్, గ్రామ ప్రజలు, ఉపాధ్యాయులు,పాల్గొన్నారు.

కుల్లాయప్ప సేవలు అభినందనీయం

ఎస్టీయు ప్రధానకార్యదర్శి మల్లు రఘునాథరెడ్డి

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : ఉపాధ్యాయు డుగా, సంఘ నాయకుడుగా కుల్లాయప్ప సేవలు అభినంద నీయమని ఎస్టీయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు రఘునాథరెడ్డి తెలిపారు. మండలంలోని క్రిష్ణంపల్లె ప్రాథమి కోన్నత పాఠశాలలో సోషియల్ స్కూల్ అసిస్టెంట్ గా పనిచేస్తూ పదవీ విరమణ చెందిన జి.పి.కుల్లాయప్ప సన్మాన కార్యక్రమం రీజనల్ కన్వీనర్ వి.వి.క్రిష్ణారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న రఘునాథరెడ్డి మాట్లాడుతూ 35 సంవత్సరాల సర్వీసులో ఎందరో విద్యార్థులను తీర్చిదిద్ది మంచి ఉపాధ్యాయుడుగా పేరు పొందారన్నారు. ఎస్టీయులో జిల్లా ఉపాధ్యక్షుడుగా ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం విశేష కృషి చేశాడన్నారు. వృత్తి పట్ల అంకితభావంతో పనిచేసి ఉత్తమ ఉపాధ్యాయుడుగా పేరు పొందారన్నారు. అనంతరం పోరుమామిళ్ల రీజియన్ పరిధిలోని కలసపాడు, ఎస్వి కాశినాయన, బి.కోడూరు, పోరుమామిళ్ల మండలాల ఎస్టీయు నాయకులు కుల్లాయప్పను శాలువా, పూలమాల, బహుమతులతో ఘనంగా సన్మానించి,బ్యాండు మేళాలతో ఊరేగింపుగా ఇంటివరకు తీసుకువెళ్లి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమం లో కాశినాయన, గోపవరం ఎంఇవోలు ఓ.నిర్మల, పి.రఘురాములు, ఎస్టీయు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురేష్ బాబు, రమణారెడ్డి, బాలగంగిరెడ్డి, రషీద్ ఖాన్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.సంగమేశ్వరరెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్లు సుబ్రమణ్యం, చంద్రహాసరెడ్డి, రామక్రిష్ణారెడ్డి, సీనియర్ నాయకులు కుండా భాస్కర్, శంకరయ్య, వాకా చంద్రశేఖర్, బాలరాజు, సుబ్బారెడ్డి, నాలుగు మండలాల ఎస్టీయు కార్యకర్తలు, కుల్లాయప్ప బంధుమిత్రులు పాల్గొన్నారు.

నాగారపమ్మకు ప్రతేక పూజలు

విశాలాంధ్ర - సుండుపల్లె : పెదినేని కాలువ పంచాయతీ బండకాడ ఈడిగాపల్లి నాగరపమ్మ తల్లికి రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమరనాథ్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఇస్మాయిల్, బిఎల్ నరసింహారెడ్డి, సర్పంచ్ జయచంద్ర, శివారెడ్డి, మోహన్ రెడ్డి, సుబ్బరామరాజు, నరసింహారెడ్డి, చంద్ర నాయక్, మధుసుధన్ నాయుడు, జయ రామిరెడ్డి, రఫిక్, రమణ,పాల్గొన్నారు.

అనారోగ్యంతో వ్యక్తి మృతి

విశాలాంధ్ర - మైలవరం : మండలంలోని వద్దిరాల గ్రామానికి చెందిన వద్దిరాల ఆశీ గోవింద్ 38 సం. అనా రోగ్యం తో ఆదివా రం ఉద యం మృతి చెందా డు. గత కొన్ని రోజులుగా అనారో గ్యం తో ఉండటంతో జమ్మలమడుగు లోని ఓ ఆసుపత్రికి వెళ్లి చికిత్స పొందుతున్నాడు. ఆదివారం ఉదయం ఆకస్మికంగా నిద్రలోనే మృతి చెందినట్లు ఆశీ అన్న గోవింద్ తెలిపారు. ఆశీకీ భార్య, ఒక కూతురు, కొడుకు వున్నారు. గత కొన్ని సంవత్సరాల క్రితం ఆశీ తండ్రి కూడా అనారోగ్యం తో మృతి చెందారు. చిన్న కుమారుడైన ఆశీ చిన్న వయసులో నే మరణించడం తో భార్య, పిల్లల రోదనతో బంధువులు శోక సముద్రంలో మునిగిపోయారు .పలువురు ప్రజా ప్రతినిధులు ఆశీకి నివాళులు అర్పించి ఆశీ అన్న గోవింద్ ను ఓదర్చారు.

గ్రామీణ ప్రాంత మహిళలకు ఉచిత శిక్షణ తరగతులు

విశాలాంధ్ర-రాయచోటి: కెనరా బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి సంస్థ, గర్ల్స్ ఐటిఐ కాలేజ్ ప్రక్కన తిరుపతి రోడ్డు, కడప వారి ఆధ్వర్యంలో టైలరింగ్, బ్యూటీ పార్లర్ మేనేజ్మెంట్, ఎమ్బ్రాయిడరి మరియు ఫాబ్రిక్ పెయింటింగ్ లపై గ్రామీణ మహిళలకు (అన్నమయ్య మరియు కడప జిల్లాల) జూలై 01 నుంచి 30 రోజుల పాటు ఉచిత శిక్షణ తరగతులు నిర్వహించనున్నారు. 18 సంవత్సరాల నుంచి 45 సంవత్సరాల వయస్సు కల గ్రామీణ నిరుద్యోగ మహిళలు పై శిక్షణా కార్యక్రమాలకు అర్హులు. గ్రామీణ ప్రాంతాల మహిళలకు ప్రాధాన్యత ఇవ్వబడును. దూరప్రాంతాల నుంచి వచ్చు వారికి ఉచిత వసతి మరియు భోజన సౌకర్యాలను కల్పించబడును. గ్రామీణ ప్రాంతాలలోని అర్హులైన నిరుద్యోగ మహిళలు ఈ ఉచిత శిక్షణ తరగతుల కొరకు తమ యొక్క ఆధార్ కార్డు మరియు రేషన్ కార్డులతో కడప లో ఉన్న కెనరా బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి సంస్థకు వెళ్లి రిజిస్టర్ చేసుకోవచ్చు. మరిన్ని వివరాల కోసం 9440905478, 9985606866, 9440933028 నంబర్లకు ఫోన్ చేసి తెలుసుకోవచ్చు.

సీఎం చంద్రబాబుతోనే ప్రజా సమస్యల పరిష్కారం

టీడీపి యువ నేత మల్లెల రవీంద్ర రెడ్డి

విశాలాంధ్ర -మైలవరం : రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు తోనే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని మండల టీడీపి యువనేత మల్లెల రవీంద్రారెడ్డి అన్నారు. ఆదివారం సాయంత్రం విశాలాంధ్ర తో మాట్లాడుతూ జగన్ పాలనలో ప్రజలు ఎన్ని ఇబ్బందులు పడ్డారో సీఎం చంద్రబాబు బాబుకు వచ్చే వినతులు చూస్తే అర్థమవుతోందని తెలిపారు. రాష్ట్ర ములో ప్రజా సమస్యలు ఎన్నో ఉన్నాయని వాటన్నింటినీ పరిష్కరించాల్సిన బాధ్యత కూటమి పైన ఉందని తెలిపారు. గత ప్రభుత్వం సరిగా చేయలేదు కాబట్టే, ఇన్ని సమస్యలతో ప్రజలు పోటెత్తుతున్నారని వెల్లడించారు. 5 ఏళ్ళ ప్రజలు ఎన్ని ఇబ్బందులు పడ్డారో వచ్చే విజ్ఞాపనలు చూస్తే అర్థమవుతోందని రవీంద్రారెడ్డి అన్నారు. పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబుకు భారీగా వినతులు వెల్లువెత్తాయి. గత ప్రభుత్వం సరిగా చేయలేదు కాబట్టే, ఇన్ని సమస్యలతో ప్రజలు పోటెత్తుతున్నారని, వీరందరి ఇబ్బందులు చూస్తుంటే ఎంతో బాధనిపిస్తోందని తెలిపారు. ప్రజాసమస్యల పరిష్కారానికి త్వరలోనే ఓ ప్రత్యేక వేదిక కూడా ఏర్పాటు చేస్తానని సీఎం హామీ ఇచ్చిన విషయం గుర్తు చేశారు . గత అయిదేళ్ల జగన్ ప్రభుత్వం దెబ్బతిన్న రహదారుల గుంతలు కూడా పూడ్చలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పుడు వర్షాకాలం ప్రారంభమవటంతో దెబ్బతిన్న రహదారులతో ప్రజలు నరకం చూస్తున్నారని అన్నారు. మరి కొద్ది రోజుల్లో దెబ్బతిన్న రహదారుల గుంతలు పూడ్చే కార్యక్రమం కూడా వెంటనే చేపడతామని తెలిపారు.

ఏబీవీపి ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు సన్మానం

విశాలాంధ్ర –ప్రొద్దుటూరు: పట్టణంలోని స్థానిక గీతాశ్రమం నందు ప్రొద్దుటూరు హిందూ సంస్కృతిక సంస్థలందరూ కలిసి సమన్వయంగా ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డికి ఆహ్వానించి ఘనంగా సన్మానం చేశారు. ఈ సన్మాన కార్యక్ర మంలో ప్రొద్దుటూరు ఏబీవీపి సభ్యులు ఎమ్మెల్యే గారిని సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు బీజేపి కో కన్వీనర్ వర్లపాడు గౌరీ శంకర్ మాట్లాడుతూ కూటమిలో భాగంగా బీజేపి, తెలుగు దేశం, జనసేన పార్టీ సంయుక్తంగా సమిష్టి కృషితో ప్రొద్దుటూరు ఎమ్మెల్యేగా నంద్యాల వరదరాజుల రెడ్డిని గెలిపించుకోవడం జరిగిందని ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏబీవీపి తరపున శాలువాతో సత్కరించి శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపి శరణ్, శివ, శ్రావన్, మహేష్‌బాబు, బీజేవైఎం జిల్లా సెక్రటరీ విక్రాంత్ మరియు సభ్యులు పాల్గొని ఎమ్మెల్యే వరదను సత్కరించారు.

మానవత సమస్త ద్వారా పేద ప్రజలకు లబ్ధి చేకూరాలి

విశాలాంధ్ర – సుండుపల్లె : మానవతా సంస్థ ద్వారా పేద ప్రజలకు లబ్ధి చేకూరాలని మానవత రాష్ట్ర కమిటీ సభ్యులు వాసుదేవ రెడ్డి పేర్కొన్నారు.మానవత సమస్త మండలంలో తొమ్మిది సంవత్సరాలు పూర్తి చేసుకుని పదవ సంవత్సరంలోకి ప్రవేశించామని మానవతా సంస్థ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు మానవత సభ్యులు అందరి సహకారంతో దిగ్విజయంగా జరిగాయని మానవతా సభ్యులందరికీ తెలియజేశా రు. అనంతరం మానవతా చైర్మన్ ను మిన్నమరెడ్డి గంగిరెడ్డి,తో పాటు సభ్యులను మరికొందరిని మెమెంటో లతో సత్కరిం చారు. మానవత నూతన కార్యవర్గం ఎంపిక అధ్యక్షులుగా మహబూబ్ భాష,ఉపాధ్యక్షులుగా సుబ్రహ్మణ్యం, ప్రధాన కార్య దర్శి హరికుమార్, సహాయక కార్యదర్శి శ్రీహరి,ఆర్థిక కోశాధి కారిగా నరసింహ,యం.చంద్రానాయక్ గణపతి నాయక్, శివకుమార్ లను మానవతా నూతన కార్యవర్గ సభ్యులుగా నియమించారు.ఈ కార్యక్రమంలో మానవత జిల్లా కార్యవర్గ సభ్యులు సాంబశివరెడ్డి,బాల ఎల్లారెడ్డి, పాల్గొన్నారు.

రోటరీ డిస్ట్రిక్ గవర్నర్‌గా సాధు గోపాలకృష్ణ ప్రమాణస్వీకారం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని స్థానిక రెడ్ల కళ్యాణమండపంలో ఆదివారం రోటరీ క్లబ్ డిస్ట్రిక్ 3160 గవర్నర్ ప్రమాణస్వీకారానికి ముఖ్య అతిథిగా మాజీ వరల్డ్ రొట్రాక్ట్ చైర్మన్ రవి వడ్లమాని చేతుల మీదుగా డిస్ట్రిక్ గవర్నర్‌గా సాధు గోపాలకృష్ణ చేతుల మీదుగా ప్రమాణస్వీకారం చేయించారు. అలాగే డిస్ట్రిక్ గవర్నర్ సాధు గోపాలకృష్ణ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా రోటరీ క్లబ్ సేవలు డిస్ట్రిక్‌లో సంఘ సేవ చేయడానికి తనవంతు ప్రయత్నిస్తానని తెలిపారు. అలాగే మాజీ గవర్నర్ మణిక్ పవర్, వేమన సతీష్, ప్రొద్దు టూరు రోటరీ క్లబ్ నుండి అసిస్టెంట్ గవర్న ర్‌గా మల్లికార్జున మరియు నూతన అధ్యక్షులు బాల సూర్యరావు, కార్యదర్శి శ్రీధర్ శర్మ, నూతన మిట్ టౌన్ రోటరీ క్లబ్ అధ్యక్షులు తుకారం, కార్యదర్శి రాజు వీరిని కూడ ప్రమాణస్వీకార మహోత్స వంలో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రెసిడెంట్ రాంప్రసాద్ రెడ్డి, మాజీ కార్యదర్శి గజ్జల వెంకటేశ్వర్ రెడ్డి, ప్రభు, తాండవకృష్ణ, జాకీం ఆహ్మద్, కేటిరెడ్డి, డిస్ట్రిక్ మీడియా చైర్మెన్ అయూబ్‌ఖాన్ పాల్గొన్నారు.

ధరల పతనంతో చీనీ రైతు విలవిల

విశాలాంధ్ర-తొండూరు: ఒకసారిగా ధరలు పతనం కావడంతో చీని రైతు విలవిలలాడుతున్నారు. పులివెందుల నియోజకవర్గం తొండూరు మండలంలోని తమ పరిస్థితి దయనీయంగా మారిందని చీనీ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు తొండూరు మండల వ్యాప్తం గా దాదాపు 7500 ఎకరాలు చీనీ పంట సాగులో ఉందని వ్యవసాయ అధికారి మధుసూదన్ రెడ్డి తెలిపా రు. ప్రతి ఏడాది ఫిబ్రవరిలో ప్రారంభమై జూన్ ,జూలై నాటికి ఏడగారు, గైరంగాల చీనా కాయల కోతలు ముగుస్తాయి ఈ సీజన్లో ప్రతిరోజు మార్కెట్లో 300 టన్నుల నుంచి 400 టన్నుల వరకు విక్రయాలు జరుగుతాయి. అదేవిధంగా పులివెందుల మార్కెట్ స్థానికంగా తోటల వద్ద రైతులు మరొక 300 టన్నుల కాయలను వ్యాపారస్తులు కొనుగోలు చేసి ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, నాగపూర్, హైదరాబాద్, బెంగళూరు, రాజస్థాన్ రాష్ట్రాలకు తరలించేవారు అయితే ఈ ఏడాది ఎండలు అధికమైనప్పటికీ ధరలు మాత్రం పెరగక పోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు ఆరుగాలం శ్రమించి కష్టపడిన పంటకు దిగుబడి వచ్చే సమయంలో ధరలు లేకపోవడంతో రైతుల్లో తీవ్ర ఆం దోళన నెలకొంది గడిచిన 20 రోజుల నుంచి పులివెం దుల మార్కెట్లో టన్ను గరిష్టంగా రూ, 15 వేల నుంచి రూ, 20 వేల లోపు వ్యాపారులు కొనుగోలు చేస్తున్నారు కాయలకు రవాణా కోత కూలీలు కమిషన్ అందులోనే చెల్లించాల్సి ఉంది. మార్కెట్లో స్థానిక వ్యాపారం తోనే వ్యాపారాలు జరుగుతుండడంతో ఆశించిన స్థాయిలో ధరలు వేయడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి అదేవిధంగా ప్రముఖ కంపెనీలు ఇతర రాష్ట్రాలకు చెందిన వ్యాపారస్తులు రాకపోవడం పట్ల రైతులకు ఆగ్రహ వ్యక్తం చేస్తున్నారు ఇతర రాష్ట్రాలకు చెందిన వ్యాపారస్తులు ప్రముఖ కంపెనీలు వస్తేనే మంచి ధరలు వచ్చే అవకాశం ఉందని ఆ దిశగా పాలకులు అధికారులు చర్యలు తీసుకోవాలని చీనీ రైతులు కోరుతున్నారు మహారాష్ట్ర కాయల ప్రభావం మహారాష్ట్రలో ఏడాది చీని కాయలు దిగుబడి అధికంగా ఉందని స్థానిక వ్యాపారులు చెబుతున్నారు ప్రతి ఏడాది ఇదే సమయంలో టన్నుకు 35 వేల నుంచి 40 వేల వరకు ధరలు పలుకుతుండేవి ఈ ఏడాది ధరలకు పెరగకపోవడం పట్ల రైతులు తీవ్ర ఆందోళన చెందు తున్నారు తెగుళ్లతో మరోవైపు ఇబ్బందులు ఇటీవల కాలంలో చీనీ తోటలకు తెగుళ్ల అధికమయ్యాయి వాటి నివారణకు క్రిమిసంహారక మందులు అధికంగా కొట్టాల్సి వస్తుందని రైతులు చెబుతున్నారు.

ముఖ్యంగా పులుసు పురుగు బంక వేరుకుళ్ళు వంటి తెగుళ్ల కారణంగా చెట్లు నిట్ట నిలువుగా ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వేలాది రూపా యలు చెల్లించి క్రిమిసంహారక మందులు వాడుతున్న ఆశించిన స్థాయిలో ఫలితం కనిపించడం లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు. పెరిగిన పెట్టుబడి ఇటీవల చీనీ తోటలకు సాగుకు పెట్టుబడి పెరిగింది ముఖ్యంగా ఎరువులు, పురుగుమందులు, కూలీల ఖర్చు అధిక మైంది . కావున ప్రభుత్వం స్పందించి గిట్టు బాటు ధర కల్పించాలి సూటు కమిషన్ లేకుండా రాష్ట్ర ప్రభుత్వం చీనీ కాయలకు టన్నుకు రూ, 50వేలు తీసుకున్నప్పుడే రైతులకు గిట్టుబాటు అవుతుంది ఇటీ వల పంట సాగుకు వ్యయం పెరిగింది కావున పులి వెందుల మార్కెట్ కు ప్రముఖ కంపెనీలను ఆహ్వానించి గిట్టుబాటు అయ్యేలా చర్యలు తీసుకోవాలని చీనీ రైతులు కోరుతున్నారు

యంయస్‌పి మండల కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర – బ్రహ్మంగారి మఠం : మండల కేంద్ర అది జాంబవంతుల అన్నదాన సత్రంలోయం యస్ పి నూతన కమిటీని ఎన్నికను జిల్లా అధ్యక్షులు రాజు ఓబన్న లక్ష్మీ ఆధ్వర్యంలో బ్రహ్మంగారిమఠం మండల ఎం ఎస్ పి నూతన కమిటీని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు నారాయణ మాదిగ జ్ఞానేశ్వర్ రావు మాదిగ నూతన కమిటీని ఏకగ్రీంచారు ఈ యం,యస్,పి,కమిటీగా మండల అధ్యక్షులుగా సగిలి సుభాష్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షునిగా ఎర్రంపల్లి జ్ఞానేశ్వర్ రావు మాదిగ నూతన కమిటీని అధ్యక్షునిగా ఏకగ్రీంచారు ఉపాధ్యక్షులుగా చిట్యాల జగజీవన్ రావు, జగదీష్ ను ఎంపికైన ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తన పైన నమ్మకాన్ని పెట్టిన జాతి బిడ్డలగా న్యాయం చేసే విధంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాలతో జిల్లా కమిటీ అనుమతితో ప్రతి గ్రామంలో వెళ్లి మాదిగల సమస్యలను పరిష్కరించే విధంగా చూస్తామని త్వరలో గ్రామంలో నూతన కమిటీలను ఏర్పాటు చేసి ఎమ్మార్పీఎస్ , ఎంఎస్ పి కమిటీ ద్వారా ఉద్యమాన్ని బలోపేతం చేస్తామని వారు తెలిపారు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రాజా ఎమ్మార్పీఎస్,సీనియర్ నాయకులు నారాయణ మాదిగ మాట్లాడుతూ ప్రతి మండలంలో దళితుల భూములు ఆక్రమణలకు గురవుతున్నాయని గతంలో దళితులకు ఇచ్చిన భూములను అధికారులు చూపించకపోవడం దళితులు ఇచ్చిన పట్టాలను వారి దగ్గర ఉంచుకొని పొలం దగ్గరకు వెళుతూ వస్తున్నారని అధికారం మాత్రం దళితుల భూములు చూపించే విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఎన్ని ప్రభుత్వాలు వచ్చిన దళితుల కు న్యాయం జరగడం లేదని దళితుల భూమి లు దళితులకు చూపించినప్పుడే నిజమైన న్యాయం జరుగు తుందని ఇప్పటికైనా జిల్లా అధికారులు దళితులకు ఇచ్చిన భూములు చూపించే విషయంలో ప్రత్యేక చూపించాలని లేనిపక్షంలో దళిత కలిసి భూ పోరాటం చేస్తామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జి కైపు భాస్కర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇసుక రవాణా వాహనాలు స్వాధీనం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : మండల పరిధి లోని హనుమనగుత్తి గ్రామ పంచాయతీ పరిధి వెంకన్నపల్లె గ్రామ సమీపంలో గల పెన్నానది నుండి అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్న వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ భాస్కర్‌రెడ్డి తెలిపారు. రెండు లారీలు, ఒక టిప్పరుతో పాటు జేసీబీ వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఆయన వివరించారు. వీటిని రెవెన్యూ అధికారులకు అప్పగిస్తామని తెలిపారు.

వైయస్సార్ కడప జిల్లాగా పేరు మార్చాలి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: వైఎస్సార్ కడప జిల్లాగా జిల్లా పేరును మార్చాలని డాక్టర్ వరణ్‌కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఉదయం రౌండ్‌టేబుల్ సమావేశం జరిగిం ది. ఈ సమావేశంలో డాక్టర్లు వరణ్‌కుమార్ రెడ్డి, నరసింహారెడ్డి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి.రామయ్య, పట్టణ అధ్యక్షులు సుబ్బరాయుడు, న్యాయవాది దాదాహయాత్, విరసం వరలక్ష్మి, గంగాధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ వరుణ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ కడప జిల్లాకు వైయస్సార్ కడప జిల్లాగా పేరు మార్చాలని డిమాండ్ చేశారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బి.రామయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో వైయస్సార్ కడప జిల్లాగా గెజిట్ రూపొందించడం జరిగిందని అన్నారు. ఎప్పటి నుండో కడప జిల్లాగా పేరున్న మన జిల్లాకు వైఎస్ఆర్ కడప జిల్లా గా పేరును మార్చాలని డిమాండ్ చేశారు.

తైవాన్ టెక్లో పరిశోధనకు వైవీయూ సహ ఆచార్యులు డా. సుబ్రమణ్యం శర్మ

విశాలాంధ్ర-కడప వైవీయూ : యోగి వేమన విశ్వవిద్యాల యం రసాయన శాస్త్ర విభాగానికి చెందిన సహ ఆచా ర్యులు డా. ఎల్. సుబ్రమణ్యం శర్మ ను తైవాన్ దేశంలో నెలరోజుల పాటు పరిశోధనలు చేసేందుకు ఆహ్వానం పంపింది. జూలై మాసం తైవాన్ దేశంలోని ప్రతిష్టాత్మకమైన తైవాన్ టెక్, తైపే లో ఉంటూ " విద్యుత్ రసాయన శక్తి ని ఉపయోగించి విద్యుత్ శక్తి తయారు చేయడం లో వినియోగించే ఫ్యూయల్ సెల్ పై పరిశోధన" చేస్తారు. తైవాన్ టెక్, కెమి కల్ ఇంజనీరింగ్ ఆచార్యులు బింగ్-జో- హ్యాంగ్ ఆధ్వర్యంలో పరిశోధనలు చేయను న్నారు. డాక్టర్ సుబ్రహ్మణ్యం శర్మ తైవాన్ కు వెళుతున్న సందర్భంగా పలువు రు అధ్యాపకులు ఆయనను అభినందించారు.

బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి

ఏపీ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు జాకట విజయ శేఖర్

విశాలాంధ్ర-కడప రూరల్ : రాష్ట్రంలో ఏపీ మాల మహానాడు ను మరింత బలోపేతం చేసే దిశగా ముందుకు వెళుతున్నట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జాకట విజయ శేఖర్ అన్నారు. నగరంలోని ఏపీ మాలమహానాడు నగర కార్యాలయంలో ఆదివారం యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు జాకట దినేష్ , కడప నగర అధ్యక్షుడు చెంచుల డేవిడ్ సత్యరాజ్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీలు ఆర్థికంగా, సామాజికంగా మరింత ఎదగాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.కడప జిల్లాకు సంబంధించి నియోజకవర్గ యువజన అధ్యక్షులు, కార్యదర్శులను ఏకగ్రీవంగా నియమిస్తున్నట్లు చెప్పారు.అనంతరం ఏపీ మాల మహానాడు యువజన విభాగం అధ్యక్షులు జాకట దినేష్ మాట్లాడుతూ నియోజకవర్గ యువజన కమిటీలు సమర్థవంతంగా పనిచేయాలని తెలిపారు. సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందించాలని సూచించారు. ఏపీ మాల మహానాడు కడప నగర అధ్యక్షులు చెంచుల డేవిడ్ సత్యరాజు మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షుడు జాకట విజయ శేఖర్ ఆదేశాల మేరకు నూతన నియోజకవర్గ యూత్ వింగ్ కమిటీలను నియమించినట్లు తెలిపారు. సంఘం నియమ, నిబంధనలకు లోబడి ప్రతి ఒక్కరు పని చేయాలని తెలిపారు. అనంతరం నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్ష కార్యదర్శులకు నియామకం పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ మాల మహానాడు స్టేట్ కన్వీనర్ విన్సెంట్, రాయలసీమ ప్రెసిడెంట్ సురేష్, కడప జిల్లా అధ్యక్షులు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

రక్తదానంతో ప్రాణదాతలు కావచ్చు : సునీల్

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : తాను ఒక్కడే రక్తదానం చేయడం కాకుండా తమ చుట్టూ ఉన్న పదిమందిని ఉత్సాహపరిచి రక్తదానం చేసేందుకు ముందుకు వచ్చేలా ప్రోత్సహించాలని సిఆర్ఐ. సుబ్బారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు సునీల్ అన్నారు. జే.బీ.వీ.ఎస్. ది ప్రిజర్వేర్ సేవ సమితి, సీఆర్ఐ. సుబ్బారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక బాలాజీ నగర్ యూత్ హాస్టల్‌లో ప్రాజెక్ట్ ఔషధ సమర్పణ లో భాగంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా ఆయన మాట్లాడుతూ అలా ప్రతి ఒక్కరూ ఈ బాధ్యతను తీసుకుంటే రక్తం కొరత వల్ల ఇబ్బందులు పడవలసిన అవసరం లేదని తెలిపారు. కార్యక్రమానికి మరో అతిథిగా విచ్చేసిన డాక్టర్ యశస్విరెడ్డి మాట్లాడుతూ రక్తదానం మీద ఉన్న అపోహల్ని పోగొట్టుకొని రక్తదానం చేయడానికి నడుంబించాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా జెబీవీఎస్‌డి ప్రిజర్వేర్ సేవ సమితి వ్యవస్థాపకుడు, ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్ అయిన అశోక్ మాట్లాడుతూ రక్తం కృత్రిమంగా ఉత్పత్తి చేయబడేది కాదు కాబట్టి ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడానికి ముందుకు వచ్చి ప్రాణదాతలు అవ్వవలసిందిగా కోరారు. ఇటీవల కాలంలో రక్తం చాలా కొరత వల్ల తల సేమియా పేషెంట్లు మరియు అస్వస్థత పరిస్థితిలో ఉన్న వారు చాలా ఇబ్బంది పడుతున్నారు. కాబట్టి ప్రతి ఒక్కరూ ముందుకొచ్చి రక్తదానం చేయడంతో ప్రాణదాతలుగా నిలుస్తారని జెబివిఎస్ సంస్థ జాయింట్ సెక్రెటరీ విజయ్ అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు,ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్స్ సోను అలి, శ్రీను, శేకర్, ఇండియన్ రెడ్ క్రాస్ సిబ్బంది, రక్తదాతలు పాల్గొన్నారు.

బలిజేపల్లి అద్భుత సృష్టి సత్య హరిశ్చంద్ర - ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : తెలుగులో వచ్చిన వందలాది నాటకాల్లో బలిజేపల్లి లక్ష్మీకాంత కవి రచించిన సత్య హరిశ్చంద్ర మేల్బంతని, ఈ నాటకానికి ఉన్నంత గౌరవం తెలుగు నాటకాల్లో మరొక నాటకానికి లేదంటే అతిశయోక్తి కాదని, అది బలిజేపల్లి వారి అద్భుత సృష్టి అని వైయస్సార్ జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి అన్నారు. వైయస్సార్ జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో కడప రాజీవ్ కల్చరల్ క్లబ్ లో ఆదివారం ఉదయం బలిజేపల్లి వారి 71వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ ఈనాటికి రెండు తెలుగు రాష్ట్రాల్లో మారుమూల గ్రామాల్లో సైతం హరిశ్చంద్ర పద్యాలు పాడని వారు కనిపించరని అన్నారు.తెలుగు విశ్రాంత అధ్యాపకులు జీవకళ సత్యనారాయణ ప్రసంగిస్తూ బలిజేపల్లి వారు నాటకం రాసి వంద సంవత్సరాలు పైబడిన ఇప్పటికీ ప్రతిరోజూ ఎక్కడో ఒకచోట హరిశ్చంద్ర ప్రదర్శింప బడందే సూర్యోదయం జరగదనే ధీమా వ్యక్తం చేశారు. మొదట రచయితల సంఘం వారు బలిజేపల్లి వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. హరిశ్చంద్ర నాటకం లో ప్రధాన పాత్రలు పోషించి ప్రేక్షక ఆదరణ పొందిన కళాకారులు తక్కోలు సుబ్బన్న, వలసిగాండ్ల సుధాకర్, భూమి రెడ్డి స్వరూపారాణి, కవి డాక్టర్ వెల్లాల వెంకటేశ్వరాచారి, శూలం పోలయ్య లను ఘనంగా సత్కరించారు. తర్వాత ప్రసిద్ధ రంగస్థల కళాకారులు మందల మురళి, బ్యాంకు గంగయ్య, బాల ఓబయ్య, రామసుబ్బయ్య హరిశ్చంద్ర నాటకం లోని పద్యాలను రాగయుక్తంగా ఆలపించారు.

ఈ కార్యక్రమంలో జ్యోతి జార్జి, సంటెన్న,చెన్నయ్య, హరి పాల్గొన్నారు.

అర్హులైన కార్మికులందరికీ సొంత ఇంటి స్థలాలు ఇవ్వాలి

ఏఐటీయూసీ మదనపల్లి పట్టణ కార్యదర్శి తిరుమల

విశాలాంధ్ర-మదనపల్లి :కార్మిక సమస్యలు పరిష్కరించడంలో గత పాలక ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని నేడు రాష్ట్రంలో అధికారంలో ఉన్న టిడిపి కూటమి ప్రభుత్వం కార్మిక సమస్యలు పరిష్కారానికి చొరవ చూపి కార్మిక కుటుంబాలను ఆదుకోవాలని ఏఐటీయూసీ మదనపల్లి పట్టణ కార్యదర్శి తిరుమల డిమాండ్ చేశారు.ఆ మేరకు ఆదివారం ఏఐటియుసి మదనపల్లి పట్టణ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా తిరుమల మాట్లాడుతూ రోజురోజుకు నిత్యవసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయని ఇంటి హద్దులు ఇతర ఇంటి ఖర్చులు పిల్లల చదువులు రోజు రోజుకూ ఆకాశం అంటుతున్నాయని పెరిగిన ధరలకు అను గుణంగా కార్మికుల వేతనాలు పెంచడంలో పాలక ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని కార్మికుల దగ్గర గొడ్డు చాకిరి చేయిస్తూ వారి శ్రమను దోచుకుంటున్నారని ఆరోపించారు పెరిగిన ధరలకు అనుగుణంగా కార్మికులకు వేతనాలు పెంచాలని కోరారు. పారిశుద్ధ కార్మికులకు ఇతర రంగాలలో పనిచేస్తున్న శ్రమజీవులకు అర్హులైన కార్మికులకు ప్రభుత్వం ఇంటిస్థలాలు మంజూరు చేసి ప్రభుత్వమే ఇంటి స్థలాలను నిర్మించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వచ్చే అరకొర జీతాలతో కుటుంబ పోషణ ఇబ్బంది పడే పరిస్థితి నెలకొన్నదని వారు అన్నారు. కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా పార్లమెంటులో చట్టాల రూపకల్పన చేస్తున్నారని ఆరోపించారు .మదనపల్లి బోధన ఆసుపత్రిలో పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డులకు, శానిటేషన్ కార్మికులకు పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించాలని కోరారు.ఇదేవిధంగా మదనపల్లి పట్టణంలో ఏఎస్ఐ హాస్పిటల్ సౌకారాలు లేవు కార్మికులకి తలనొప్పిగానే జరముగాని కడుపునొప్పిగానే వస్తే ఓన్లీ టాబ్లెట్ తప్ప ఇంజిన్ లో గాని గ్లూకోస్ పాటలు గాని ఇతర సౌకర్యాలు ఏమి గాని లేవు దీనిపైన కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కౌన్సిల్ సభ్యులు దేవా ఏఐటీయూసీ నియోజవర్గ సహాయ కార్యదర్శి ముబారక్ పట్టణ ఉపాధ్యక్షులు వాసు చలపతి నరసింహులు గోపాల్ రామకృష్ణ ఇంద్రాణి చంద్ర శ్రీరాములు పాల్గొన్నారు.

కొన్ని మీడియా గ్రూపులో వస్తున్న వార్తలు అవాస్తవం

సిద్ధవటం ఫారెస్ట్ రేంజ్ అధికారి కళావతి

విశాలాంధ్ర-సిద్ధవటం : సిద్ధవటం మండలం వెలుగు పల్లి పరిసర ప్రాంతాల్లో చిరుత పులి తిరుగుతున్నట్లు కొన్ని మీడియా గ్రూపుల్లో వస్తున్న వార్త కథలు అవాస్తవమని సిద్ధవటం ఫారెస్ట్ రేంజ్ అధికారి కళావతి అన్నారు. ప్రతిరోజు మా సిబ్బంది విధి నిర్వహణలో భాగంగా అన్ని గమనిసున్నారని సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేశామని తిరుగుతున్నట్లు వస్తున్న వార్తలు పూర్తిగా అవాస్తవమని ఫారెస్ట్ రేంజ్ అధికారి కళావతి అన్నారు.

లోక్ అదాలతో 87 కేసులు పరిష్కారం

విశాలాంధ్ర-సిద్ధవటం : సిద్ధవటం జూనియర్ సివిల్ జడ్జి కోర్టు పరిధిలో బద్వేల్లో శనివారం జరిగిన జాతీయ లోక్ అదాలత్ 87 కేసులు పరిష్కారం అయ్యాయని 8, లక్షల,66 వేల,06 రికవరీ అయినట్లు కోర్టు సిబ్బంది తెలియజేశారు. బద్వేలు అదనపు జూనియర్ సివిల్ జడ్జి గాయత్రి సిద్ధవటం ఇన్చార్జిగా ఉండడంతో బద్వేల్లో లోక్ అదాలత్ ద్వారా సిద్ధోటం కోర్టు పరిధిలో 87 కేసులు పరిష్కారమయ్యాయి.

ప్రతి ఒక్కరు ఒక చెట్టును నాటండి : ఎమ్మెల్యే షాజహాన్ భాష

విశాలాంధ్ర-మదనపల్లి: ప్రతి ఆదివారం చెట్లును నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే షాజహాన్ భాష. పట్టణంలో పచ్చదనాన్ని పెంపొందించేందుకు...ప్రశాంతతకు మారు పేరైన మదనపల్లిలో 50వేల చెట్లును పెంచాలని ప్రణాళికతో నేడు చెట్లు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మదనపల్లి మున్సిపల్ పరిధిలోని బికెపల్లి కాలనీలో మున్సిపల్ కమిషనర్ ప్రమీల, సచివాలయ సిబ్బంది,తెలుగుదేశం పార్టీ నాయకుల తో కలసి ఎమ్మెల్యే షాజహాన్ భాష చెట్లును నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే తరాలకు మంచి వాతావరణంలో పాటు ఆరోగ్యకరమైన ఆక్సిజన్ అందించే విధంగా ప్రతి ఇంటికి ఒక చెట్టు నాటేలా ప్రతి ఆదివారం ప్రభుత్వ ఉద్యోగులు ప్రజా సంఘాలు పట్టణ ప్రజలు విజయవంతం చేయాలన్నారు. చెట్ల వల్ల అనేక రకాల లాభాలతో పాటు పర్యావరణాన్ని మంచి వాతావరణం నెలకొల్పే దిశగా మదనపల్లిని కాలుష్యం లేని పట్టణంగా తీర్చిదిద్దా అన్నారు.ఈకార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

చేను కాదు మురుగునీటి కాలవే

విశాలాంధ్ర-రామసముద్రం :అవును మీరు చూస్తున్నది నిజం. చేను కాదు మురుగునీటి కాలువే మండలంలోని మాలేనత్తం పంచాయతీ మూగ ఎర్రపల్లి గ్రామంలోని మురుగునీటి కాలువ దుస్థితి మురినీటి కాలువ పట్టించుకునే నాధుడు లేక గడ్డి ఏపుగా పెరిగి మురుగునీటి కాల్వను పూర్తిగా కనుమరుగు చేసింది దీంతో ఎక్కడ మురుగునీరు

అక్కడే నిల్వ ఉంటున్నదిఇక్కడే కాక మండలంలోని అరికెల పంచాయతీలోనూ పలు గ్రామాలలో మురుగు నీటిని పట్టించుకునే నాధుడే లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు వర్షాకాలం ప్రారంభం అవుతుండడంతో ప్రజలు రోగాల బారిన పడే అవకాశం లేకపోలేదు ఇప్పటికైనా సంబంధం అధికారులు స్పందించి పారిశుధ్యం పై దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రతిభా విద్యార్థులకు నగదు పురస్కారాలు

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల నియోజకవర్గ పరిధిలో పదో తరగతి నందు ప్రతిభ చూపిన విద్యార్థులకు నగదు పురస్కారాలు ఆదివారం అందజేశారు. పట్టణంలోని పెన్షనర్లసంఘం నందు మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు సుబ్బరాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆ మేరకు నగదు పరస్కారాలతో పాటు మెమెంటోలు, ప్రశంసాపత్రాలను మున్సిపల్ కమిషనరు రమణారెడ్డి, శివగంగ మైన్ యజమాని గువ్వల గంగాధర్ల చేతుల మీదుగా విద్యార్థులు నాగ రుషిత, ఐశ్వర్య, జశ్వంత్‌లకు (రూ.10వేలు)విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా కమిషనరు రమణారెడ్డి మాట్లాడుతూ పులివెందుల పట్టణ పురోభివృద్ధిలో మానవతా సంస్థ భాగస్వామ్యం ఎంతో అవసరమన్నారు. పరిశుభ్రత, పచ్చదనం, ఆరోగ్యం, వివిధ రకాలుగా ప్రబలే వ్యాధుల నివారణ తదితర అంశాలపై ఆయన అవగాహన కల్పించారు. కార్యక్రమానికి విచ్చేసిన మరో విశిష్ట అతిథి గువ్వల గంగాధర్ మాట్లాడుతూ మానవతా సంస్థ చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలకు తమ వంతు సాయం అందిస్తానన్నారు. కార్యక్రమంలో చైర్మన్ డివి కొండారెడ్డి, అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారి సుబ్బరాయుడు, చంద్రశేఖర్‌రెడ్డి, హరిశ్చంద్రారెడ్డిలతో పాటు విశ్వనాథరెడ్డి, దాత చవ్వాకృష్ణారెడ్డి, శంభురెడ్డి,గోపాల్‌రెడ్డి,శేషయ్య పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఏర్పాటు

స్థానిక పెన్షనర్ల సంఘం నందు ఆదివారం మానవతా సంస్థ నూతన కార్యవర్గం ఏర్పాటైంది. అధ్యక్షులుగా గంగిరెడ్డి, కార్యదర్శిగా జయరాజ్, కోశాధికారిగా హరిశ్చంద్రారెడ్డి, సభ్యులు, డైరెక్టర్లు ఏకగ్రీవం ఎన్నికయ్యారు. మానవతా సంస్థ సేవా కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకెళ్తామని వారు స్పష్టంచేశారు.

రమణమ్మ సేవలు ప్రశంసనీయం

విశాలాంధ్ర-తొండూరు: తొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కమ్యూనిటీ ఆరోగ్య అధికారిగా విధులు నిర్వహించిన రమణమ్మ సేవలు ప్రశంసనీయమని వక్తలు కొనియాడారు. తొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రమణమ్మ ఆదివారం పదవి విరమణ కార్యక్రమం సందర్భంగా ఆరోగ్య అధికారి ఖాజామొయిద్దీన్, డాక్టర్ ఆరిఫుల్లా, డాక్టర్ రేష్మా ఆధ్వర్యంలో రమణమ్మను సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రమణమ్మ విధులను చాలా బాధ్యతో నిర్వహించేదని జిల్లాలో ఉన్న మహిళా కమ్యూనిటీ ఆరోగ్య అధికారులలో కంప్యూటర్ యందు పూర్తి అవగాహన కలిగి ఉన్నారన్నారు అధికారులకు తలలో నాలుక వలె సిబ్బంది తో సన్నిహితంగా ఉంటూ ఉత్తమ విధులను అందించారని తెలియచేసారు. రమణమ్మ అందించిన సేవలు వెల కట్టలేని వారు మా ఆరోగ్య కేంద్రంకు పెద్దదిక్కుగా ఉండేదని ఆమె సేవలు మరువలేవని కొనియాడారు. 1983 వ సం నుండి అనేక చోట్ల అనేక క్యాడర్లలో పనిచేసి 2020 సంవత్సరం నుంచి తొండూరు ఆరోగ్య కేంద్రంలో ఉత్తమ సేవలు అందించారని కొనియాడారు కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ మల్లయ్య సూపర్ వైజర్ శశికళ ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వికలాంగుల పించన్ల పంపిణీపై అపోహలు వద్దు

రాష్ట్ర వికలాంగుల సంక్షేమ అధ్యక్షులు వంగిమళ్ళ రంగారెడ్డి



విశాలాంధ్ర-గాలివీడు: వికలాంగుల పెన్షన్ల పంపిణీపై ఎలాంటి అపోహలు, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రాష్ట్ర వికలాంగుల సంక్షేమ అధ్యక్షులు వంగిమళ్ళ రంగారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ గతంలో మనము చేసిన ఉద్యమాల ఫలితంగానే ప్రస్తుత ప్రభుత్వం వికలాంగులకు 6 వేల రూపాయలు పెన్షన్ ఇవ్వడానికి ముందుకు రావడం అభినందనీయం అన్నారు. ఇలాంటి తరుణంలో ఎక్కువ ఇస్తున్న ఇతర పెన్షన్లతో పోల్చుకుని బాధపడటం సబబు కాదని గుర్తుకు చేశారు.ఇక పెన్షన్ల పంపిణీ విషయంలో ఎలాంటి అపోహలు వద్దని, ఎప్పటిలాగే జులై 1 వతేదీ నాడు లబ్ధిదారుల ఇళ్ల వద్దనే పంపిణీ కార్యక్రమం సజావుగా సాగుతుందన్నారు.అనంతరం పెన్షన్ల పెంపుపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేశారు.

పండుగ వాతావరణంలో పింఛన్ల పంపిణీ

మదనపల్లి ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ భాష

విశాలాంధ్ర-రామసముద్రం: ఒక పండుగ వాతావరణంలా రాష్ట్రంలో పెంచిన పింఛన్ల పంపిణీ జరుగుతుందని మదనపల్లి ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ భాష తెలిపారు. ఆదివారం ఆయన రామసముద్రం మండలంలోని చెంబకూరు పంచాయతీ మచ్చువారి పల్లి గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు మూడు నెలల పెంచిన పింఛనుతో పాటు జులై నెల పింఛను అందిస్తున్నట్లు చెప్పారు. వైకాపాలనలో రాష్ట్రం అధోగతి పాలైందని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. చంద్రబాబు నాయుడు సారధ్యంలో రాష్ట్రం అభివృద్ధి సంక్షేమంలో పరుగులు పెడుతుందని పేర్కొన్నారు. ఇప్పటికే పింఛన్లు పంపిణీకి అధికారులు పూర్తిస్థాయి ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మదనపల్లి టౌన్ బ్యాంక్ మాజీ చైర్మన్ నాదెళ్ల విద్యాసాగర్, మండల పార్టీ అధ్యక్షుడు గౌని వారి విజయకుమార్ గౌడ్, సర్పంచ్ వెంకటరమణ, మాజీ సర్పంచులు తిప్పన్న, చలపతి నాయుడు, సీతారామస్వామి, ఇలియాజ్ భాష, టేకుపల్లి రమణ పాల్గొన్నారు

నాణ్యత లేక

ముక్కలైన సిమెంట్ రోడ్డు

విశాలాంధ్ర - జమ్మలమడుగు : జమ్మలమడుగు పట్టణంలోని మున్సిపాలిటీ కార్యాలయం ఎదురుగా ఉన్న సిమెంటు రోడ్డు నాణ్యత లేకపోవడంతో ముక్కలుగా చీలిపోయింది. అధికారులతో కుమ్మక్కై సరైన పర్యవేక్షణ లేకపోవడంతో గుత్తేదారులు ఇష్టానుసారంగా ఆ రోడ్డు నిర్మాణం పనులు చేశారు. రోడ్డు వేసిన కొన్ని రోజులకే ముక్కలుగా చెల్లిపోయింది. రోడ్డు వేసే సమయంలో ఇంజనీరింగ్ విభాగం అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో గుత్తేదారులు నాణ్యత లేకుండా రోడ్డును వేశారు. మున్సిపల్ కార్యాలయము ఎదురుగానే ఇలాంటి పరిస్తితి ఉన్నప్పటికీ మున్సిపల్ అధికారులు స్పందించడం లేదు. ఈ రోడ్డు నుండి శేషారెడ్డి పల్లె, రోటరీ నగర్, రైల్వే స్టేషన్ కు ప్రజలు నిత్యం ప్రయాణిస్తుంటారు. ఈ రోడ్డు నుండి ద్విచక్ర వాహనదారులు స్కూటర్లు నడపాలంటే చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. కొన్ని సమయాలలో ద్విచక్ర వాహనం జారిపడి ప్రమాదాలకు గురైన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. రాత్రి సమయాల్లో ఆ ప్రాంతంలో విద్యుత్ దీపాలు లేకపోవడంతో ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. విష సర్పాలు సైతం ముక్కలైన సిమెంటు రోడ్డులో ఉంటున్నాయని పలువురు చెబుతున్నారు. ఉదయం, సాయంకాలం వేళల్లో పాదచారులు వాకింగ్ కు ఈ రోడ్డు నుండి వెళ్తుంటారు. పాదచారులు సైతం చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. ఇటీవలే ఒక వ్యక్తి ప్రమాదానికి గురై కాలు విరిగి ఫ్రాక్చర్ కావడం జరిగింది. మరో ఘటనలో యువకునికి గాయా లయి లివర్ దెబ్బతినిందని వైద్యులు తెలిపారు. కనీసం ఇప్పటికైనా జమ్మలమడుగు శాసనసభ్యులు ఆదినారాయణ రెడ్డి మరియు ఆర్ అండ్ బి అధికారులు స్పందించి రోడ్డును మరమ్మతులు నిర్వహించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. లేదంటే నాణ్యతతో నూతన సిమెంట్ రోడ్డు నిర్మించి వాహనదారులకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని ప్రజలు కోరుతున్నారు.

రాత్రి సమయంలో వాహనదారులు ఇబ్బందులు గురవుతున్నారు.(మహబూబ్ బాషా - జమ్మలమడుగు).

మున్సిపాలిటీ ఎదురుగా ఉన్న రోడ్డులో రాత్రి సమయాలలో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. చీకటిగా ఉండడంతో వాహనదారులకు అర్థం కావడం లేదు. నిత్యం అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి.

నాణ్యమైన రోడ్డును నిర్మించాలి:(ప్రసాద్ సిపిఐ-నాయకులు-జమ్మలమడుగు)

అధికారుల పర్యవేక్షణలో నాణ్యమైన సిమెంట్ రోడ్డును నిర్మించాలి. ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు.అధికారులు వెంటనే స్పందించి తగిన చర్యలు చేపట్టాలి.

కాగితాలలోనే ప్లాస్టిక్ నిషేధం

టాస్క్ ఫోర్స్ పేరిట హడావుడి

ఆచరణలో అంతంత మాత్రమే

విశాలాంధ్ర - జమ్మలమడుగు : పర్యావరణానికి హానికరంగా మారిన ప్లాస్టిక్ కవర్లు, ఒక్కసారి వాడే సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను గత ఏడాది నుండి కేంద్ర ప్రభుత్వం నిషేధించింది. దీన్ని రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలని ఆదేశించింది. కాగా జమ్మలమడుగు పట్టణంలో ప్లాస్టిక్ నిషేధం కాగితాలల్లోనే కనిపిస్తుంది. అమలు పకడ్బందీగా జరుగుతోందని అధికారులు చెబుతున్న ప్పటికీ, బహిరంగంగా మున్సిపల్ అధికారుల ఎదుటే విచ్చలవిడిగా ప్లాస్టిక్ వినియోగం జరుగుతున్నప్పటికీ చర్యలు తీసుకోవడం లేదు. జమ్మలమడుగు పట్టణంలోని ప్రధాన వాణిజ్య కూడలల్లో ప్లాస్టిక్ అమ్మకాలు కొని విచ్చలవిడిగా వినియోగిస్తున్నారు. గతేడాది స్టార్ టాస్క్ ఫోర్స్ పేరుతో హడావుడి చేసిన మున్సిపల్ అధికారులు నిబంధనలు ఉల్లంఘించిన వారిపై అపరాధ రుసుము విధించారు. తర్వాత పర్యవేక్షణను గాలికి వదిలేశారు. మరోవైపు ప్రజా ఆరోగ్య, పారిశుద్ధ విభాగం సిబ్బంది ఎక్కడైనా ప్లాస్టిక్ కవర్లు కనిపిస్తే ఆయా దుకాణం దారులు వ్యాపారులకు లోపాయికారికంగా సహకరిస్తూ అందిన కాడికి దండుకుని జేబులు నింపుకొని వదిలేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. టాస్క్ ఫోర్స్ పేరిట ఏర్పాటుచేసిన బృందం అపరాధ రుసుంగా వసూలు చేసిన మొత్తం మున్సిపాలిటీ ఖజానాకు ఎంత జమ చేశారన్న వివరాలు ప్రజలకు ఇంతవరకు తెలపడం లేదు. ఇప్పటికీ నిషేధిత పాలిథీన్ కవర్లు తోపుడుబండ్లపై, హోటల్లు, కూరగాయలు, పండ్ల వ్యాపా రులు వద్ద, పాలు, పెరుగు విక్రయ దుకాణాలలో కనిపిస్తున్నాయి. కొన్నిచోట్ల 121 మైక్రాల కంటే ఎక్కువ మందం ఉన్నట్లు ముద్రించిన కవర్లు కనిపిస్తు న్నాయి. ఇకనైనా అధికారులు స్పందించి పకడ్బందీగా చర్యలు తీసుకోకుంటే నిషేధిత లక్ష్యాలు నీరుగారుతుందని పర్యావరణ ప్రేమికులు అంటున్నారు.

విచ్చలవిడిగా వినియోగం

ఇది ఇలా ఉండగా జమ్మలమడుగు పట్టణంలో ఒక్కసారి వాడి పడేసే ప్లాస్టిక్ విచ్చలవిడిగా వినియోగిస్తున్నారు. కొబ్బరి బొండాల దుకాణాల వద్ద పల్చని ప్లాస్టిక్ బాటిల్లు, కొన్ని హోటల్లో అల్పాహారం స్టాల్స్ వద్ద ప్లాస్టిక్ స్పూన్లు, ఫోర్కు, గ్లాసులు వాడుతున్నారు. మార్కెట్లోని పలు దుకాణాలలో వీటిని అమ్ముతుండడంతో వినియోగదారులు కొనుగోలు చేస్తున్నారు. ప్రజా ఆరోగ్య విభాగానికి సిబ్బంది ప్రస్తుతం భారీగా ఉన్నందున ఒకటి,రెండు నెలలు కాకుండా నిబంధనలు అమలు పక్కాగా చేపట్టాల్సిన అవసరం ఉంది. శానిటరీ ఇన్స్పెక్టర్లు సూపర్వైజర్లు పక్కాగా దృష్టి సారించి నిబంధనలు, చట్టం పక్కాగా అమలు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ప్లాస్టిక్ నిషేధం ఏమంత కష్టం కాదని కొన్ని పట్టణ పురపాలక సంస్థల్లో ఇప్పటికే నిరూపించిన విషయం తెలిసిందే.

కఠిన చర్యలు లేకపోవడంతోనే:

రకరకాల కార్యక్రమాలతో హడావుడి చేసే అధికారులు ప్రజాప్రతినిధులు మామూలు రోజులలో పర్యావరణ పరిరక్షణ పై గట్టి దృష్టి సారించడం లేదు. పట్టణంలోని మెయిన్ బజార్, తాడపత్రి రోడ్డు, ముద్దనూరు రోడ్డు, ప్రొద్దుటూరు రోడ్డు, మార్కెట్ రోడ్డు, తదితర ప్రధాన కూళీలలో ప్లాస్టిక్ వస్తువుల వినియోగం ఎక్కువగా కనిపిస్తుంది. సింగిల్ యూస్ బాటిళ్లు విక్రయించే దుకాణాలు పట్టణంలో చాలా ఉన్నాయి. వీటి అన్నిటిపై మున్సిపల్ అధికారులు దృష్టి సారించి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

యోగివేమన విశ్వవిద్యాలయంలో అడ్డగోలు విధానాలకు స్వస్తి: టిఎన్ఎస్ఎఫ్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : యోగి వేమన యూనివర్సిటీని భ్రష్టు పట్టించిన విసి చింతా సుధాకర్, రిజిస్టర్ వెంకట సుబ్బయ్య, ఆర్కిటెక్చర్ యూనివర్సిటీ రిజిస్టర్ సురేంద్ర నాథ్ రెడ్డి తమ పదవుల నుంచి తప్పుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఆదివారం టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బొజ్జ తిరుమలేష్ ఆధ్వర్యంలో వైవియు ముఖద్వారం వద్ద ఉన్న యోగివేమన విగ్రహానికి పాలాభిషేకం చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాసాపేట శివ, జిల్లా అధ్యక్షుడు బొజ్జ తిరుమలేష్ మాట్లాడుతూ వైసిపి ఐదేళ్ల పాలనలో ఆ పార్టీ అధినేత జగన్ బంధువులు విశ్వవిద్యాలయాలను భ్రష్టు పట్టించారన్నారు. ఆర్కిటెక్చర్ యూనివర్సిటీ రిజిస్టర్ గా ఉన్న మాజీ ముఖ్యమంత్రి జగన్ బామ్మర్ది ఈసీ సురేంద్రనాథ్ రెడ్డి ఆడిందే ఆట పాడిందే పాట అన్నట్లు యోగివేమన, ఆర్కిటెక్చర్ యూనివర్సిటీలలో పాలన జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం మారడంతో వైకాపాతో అంటగాగిన విసి, రిజిస్టర్లు అవినీతి బాగోతం బయటపడడంతో సమాధానం చెప్పుకోలేక ఇలా తప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు. ప్రభుత్వం నుండి వచ్చిన నిధులలో విభాగాల విభాగాల వారీగా దొంగతండర్లతో ప్రజాధనాన్ని దోచుకున్నారన్నారు.అదేవిధంగా విద్యార్థుల ఫీజుల రూపంలో యూనివర్సిటీకి వచ్చిన కోట్లాది రూపాయలకి లెక్కలు చూపకుండా బ్యాంకుల నుండి డ్రా చేశారన్నారు. వాటన్నిటిని వెనక్కి కక్కిస్తామని శ్వేత పత్రం విడుదల చేపిస్తామని తెలిపారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే విద్యార్థి లోకమంతా సంబర వాతావరణం నెలకొందన్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ వైవియు నాయకుడు భరత్, జిల్లా ఉపాధ్యక్షుడు ఏటూరి లోకేష్, విశ్వనాథ్, పి. డేవిడ్, అమృత్ అరవింద్ పాల్గొన్నారు.

నేడు పెన్షన్ల పంపిణీ

విశాలాంధ్ర - సుండుపల్లి : తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఆదేశాలమేరకు సోమ వారం రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ సుగ వాసి బాలసుబ్రమణ్యం ఉదయం ఎన్టీఆర్ భరోసా పింఛన్ కార్యక్ర మాన్ని మండల కేంద్రంలోని వినాయ క నగర్ లో తెలుగు దేశం పార్టీ మం డల అధ్యక్షుడు కల్లేరెడ్డప్ప పేర్కొన్నారు. ఈ బృహత్వ మైన కార్యక్ర మానికి టీడీపీ నాయకు లు జన సేన, బిజెపి నాయ కులు, కార్య కర్త లు, పాల్గొని జయప్రదం చేయలని కోరారు.

నేడు కలెక్టరేట్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

విశాలాంధ్ర-రాయచోటి: ప్రజల నుంచి వారి సమస్యలను స్వీకరించి, వాటిని పరిష్కరించేందుకు జూలై 1న సోమవారం ఉదయం 10.00గం.ల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమాన్ని అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి తో పాటు గ్రామ, మండల, డివిజన్ స్థాయిలో కూడా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిషోర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు తమ విజ్ఞప్తులను సంబంధిత గ్రామ, మండల, డివిజన్లలో అధికారులకు ఇవ్వాలని ఆయన సూచించారు.

ప్రతి ఉద్యోగకి పదవి విరమణ తప్పనిసరి

విశాలాంధ్ర - బ్రహ్మంగారి మఠం : మండల పరిధిలోని పలుగురాళ్లపల్లె పశు వైద్యశాలలో సబ్ అర్జినేట్ పనిచేస్తున్న యుద్ధం నాగయ్య తమ విధులు నిర్వహిస్తూ ఈరోజుతో పదవి వివరణ ముగించడం జరిగిందని ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవి వివరణ విధుల చేరెపుడే పదవి వివరణ డేటును నమోదు చేస్తారని జిల్లా పశు శాఖ ఉప సంచాలకులు శారద పేర్కొన్నారు ఆదివారం మండల పరిధిలోని పలుగురాళ్లపల్లె పశు వైద్యశాలలో సబ్ అర్జినేట్ పనిచేస్తున్న పదవి వివరణ పొందడం బాధాకరంగా ఉందని నాగయ్య తను విధుల్లో అధికారులతో పాటు ప్రజల కూడా అందుబాటులో విధులు నిర్వహించేవాడని ఆయన పదవి వివరణ పొందడం అయితే పదవి వివరణ ఉంటుందని ఆయనకు కుటుంబ సభ్యులు సహకరించి స్వేచ్ఛగా కుటుంబ సభ్యులతో ఉండాలని ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుతున్నాముడివిజన్ సంచాలకులు వెంకటసుబ్బ శ్రీనివాసులు మాట్లాడుతూ నాగయ్య తమ విధుల్లో ఎంతో చురుగ్గా పాల్గొనేవాడని ప్రజలతో పాటు అధికారులకు తో కలిసి మెలిసి ఉండేవాడని పశువులకు వైద్య సేవలో ఆయన విధులు అంత జాగ్రత్తగా పాటించేవాడని అలాంటి వ్యక్తి ఈరోజు పదవి ఉన్న పొందడం మనలో ఒక్కనిగా ఉండి ఆయన కుటుంబ సభ్యులతో ఉండడం కొంత బాధాకరంగా ఉన్న కానీ ప్రభుత్వ ఉద్యోగాలకు ఎన్ని మామూలేనని ఆయన ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటూ ఆయనను కుటుంబ సభ్యులు చిన్న పిల్లవాడిగా చూసుకోవాలని కుటుంబ సభ్యులను కోరుకుంటున్నాము అనంతరం ఆయనను పూలమాలతో సత్కరించారు కుటుంబ సభ్యులు బంధువులు స్నేహితులు అభినందించారు మేళతాళాలతో మంగళ వాయిద్యాలతో భారీగా ఊరేగింపుతో ఇంటి వరకు సాగనింపారు ఈ కార్యక్రమంలో జిల్లా పశు వైద్యాధికారులు విజయ్ కుమార్ అన్నమయ్య వైద్యాధికారులు నిత్యానంద లక్ష్మీ నరసయ్య, గోపాలమిత్రలు బంధువులు పాల్గొన్నారు.